కర్నూలు । నంద్యాల
వార్త
30 ఏప్రిల్, 2025 బుధవారం పేజీలు 4

# సాగునీటి పన్ను వసూలుకు చర్యలు చేపట్టండి : జిల్లా కలెక్టరు



**నంద్యాల, ఏప్రిల్ 29, ప్రభాతవార్త ప్రతినిధి**
ఏళ్ల తరబడి పేరుకుపోయిన సాగునీటి పన్ను బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో సాగునీటిపన్ను వసూళ్లు, ఆయకట్టు స్థిరీకరణపై ఇరిగేషన్ అధికారులతో కలెక్టరు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింటుకలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్‌ఓ రాము నాయక్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ సాగునీటి కాలువల ద్వారా సాగుచేసిన భూములకు నీటిపారుదల రుసుం వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కెసికెనాల్ ద్వారా 1,62,854.46 ఎకరాలు, ఎస్ఆర్‌బిసి ద్వారా 1,53,034.8ఎకరాలకు, తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా 1,28,246.73 ఎకరాలకు, మైలవరం రిజర్వాయరు ద్వారా 740.21 ఎకరాలకు, శివభాష్య ం సాగర్ ప్రాజెక్టు ద్వారా 12,092 ఎకరాలకు, 104 మైనర్ ఇరిగేషన్ చెరువుల ద్వారా 40.056.79 ఎకరాలకు నీరు అందుతున్నదన్నారు. అందుకు గాను మాన్యువల్ ప్రకారం సుమారు రూ.20కోట్ల డిమాండు వరకు సాగు నీటిపన్ను వసూలు చేయవలసి ఉందన్నారు. జిల్లాలో ఉన్న 360గ్రామాల నుంచి నీటి పన్నులు వసూలు చేస్తున్నారని, మిగిలిన 104 గ్రామాలకు నీటిపన్ను వర్తించరాదన్న అంశంపై ఇరిగేషన్, రెవెన్యూ సిబ్బంది పునఃపరిశీలించాలని కలెక ్టర్ ఆదేశించారు. నీటిపన్ను కోసం 338 గ్రామాల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేశామని, పెండింగ్‌లో ఉన్న 24 గ్రామాల వివరాలను బుధవారం సాయంత్రం లోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు పాతబకాయిలు, 1431 ఫసలివరకు నీటిపన్ను మొత్తం దాదాపు రూ.20కోట్ల రూపాయలుగా లెక్కించిన మొత్తాన్ని త్వరితగతిన వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సిద్దాపురం లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధిఇంచి 21,300 ఎకరాలకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు అందిస్తున్నామన్నారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ఆయకట్టు స్థిరీకరణ చేసేలా రెవెన్యూ, ఇరిగేషన్ సిబ్బంది చర్యలు తీసుకోవాలని కలెక్టరు ఆదేశించారు. ఈ సమావేశంలో కర్నూలు, నంద్యాల జిల్లాల నీటిపారుదలశాఖ సూపరింటెంట్ ఇంజనీర్లు రెడ్డిశేఖరరెడ్డి, శివప్రసాదరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక అభివృద్ధి రైల్వే అనుసంధానం ఎంతో అవసరం

**– ఢిల్లీ కేంద్ర రైల్వేమంత్రి ఆశ్వని వైష్ణవ్‌ను కలిసిన రాష్ట్ర మంత్రి టీజీ భరత్**



**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 29, ప్రభాతవార్తః**
ఆంధ్రప్రదేశ్‌లో ఇండస్ట్రియల్ కారిడార్‌ల అభివృద్ధి వేగంగా జరిగేందుకు పూర్తిగా సహకరించాలని కేంద్ర రైల్వేమంత్రి ఆశ్వనీ వైష్ణవ్‌ని రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ కోరారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులకు టీజీ భరత్ చర్చించారు. నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నోడ్స్ హైదరాబాద్ బెంగుళూరు ఇండ స్ట్రియల్ కారిడార్ కింద ఓర్వకల్లు నోడ్ చెన్నై బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్ కింద కృష్ణపట్నం నోడ్‌ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈనోడ్‌లకు రైల్ కనెక్టివిటి కోసం అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధిపై కేంద్ర మంత్రితో చర్చించి వినతిపత్రం అందజేశారు. ఓర్వకల్లు నోడ్ కింద దూపాడు రైల్వేస్టేషన్ నుండి ఓర్వకల్లు మీదుగా బేతంచెర్ల వరకు కొత్త కార్డ్ రైల్వే లైన్ అభివృద్ధి, ఓర్వకల్లు పారి శ్రామిక నోడ్ కొరకు రైల్వేసైడింగ్ 53 కిలోమీటర్ల అభివృద్ధి చేయాలని కోరారు. ఎన్ఐసిడిఐటి ఫ్రేమ్ వర్కు కింద మూడు పారిశ్రామిక కారిడార్ లలో మూడు నోట్లను అభివృద్ధి చేసేందుకు కేంద్రప్రభుత్వ మద్దతుతో రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుందని వివరించారు. 73వ నెట్‌వర్కు ప్లానింగ్ గ్రూప్ సమావేశంలో పాటు డిపిఐటి సమావేశాల్లో రాష్ట్రంలోని అవసరమైన పారిశ్రామిక నోడ్‌లను రైలు కనెక్టివిటి అందించాలని సూచించిందని కేంద్ర మంత్రికి వివరించారు. ఓర్వకల్లు కృష్ణపట్నం నోడ్‌లను ప్రతిపాదిత రైల్వే సైడింగ్ లైన్ల అభివృద్ధిని చేపట ్టడానికి ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను రైల్వే మంత్రిత్వశాఖ వీలైనంత త్వరగా అమోదించేలా చూడాలని ఆయన కోరారు. ఈనోడ్‌లకు రైలు కనెక్టివిటిని మెరుగుపరచడం వల్ల లాజిస్టిక్స్ పార్కులు కార్గొటెరి ్మనల్ ఓడరేవు వస్తువులను తరలించేందుకు వీలు ఉంటుందన్నారు.

# శ్రీశైలం డ్యాం భద్రతపై ఎన్.డి.ఎస్.ఏ బృందం పరిశీలన





**శ్రీశైలంప్రాజెక్టు, ఏప్రిల్29, ప్రభాతవార్త**
ఉభయ తెలుగు రాష్ట్రాలకు త్రాగు, సాగునీటికి భహుళార్ధ సాదక ప్రాజెక్టుగా పేరుగాంచిన శ్రీశైలం జలాశయంను మంగళవారంనాడు నేషనల్ డ్యాం సేఫ్టి ఆధారిటి బృందం క్షేత్రస్థాయిలో పరిశిలించారు. వీరికి శ్రీశైలం డ్యాం చీఫ్‌ఇంజనీరు కబిర్‌బాషా ఘనస్వాగతం పలికారు. జలశయం స్థితిగతులపై ఎన్.డి.ఎస్.ఏ చైర్మన్ అనిల్ జైన్(న్యూడిల్లి) డ్యాం వ్యూ పాయింటు వద్ద డ్యాం ఎస్.ఈ శ్రీరామచంద్రమూర్తి, అధికారులతో సమావేశం అయి వివరాలను అడిగితెలుసుకున్నారు. 2009 వ ఏడాదిలో జలాశయంకు సామర్థ్యంకు మించి అత్యదిక క్యూసేక్యుల నీరు వచ్చిన సందర్భంగా డ్యాం రెడియల్ క్రస్ట్‌గేట్లకు ముందు ఉన్న ప్లంజుపూల్ వద్ద 100 అడుగుల మేర గోయ్యి పడడంతో జలాశయాలకు సంబందించి 2014వ సంవత్స రంలో సి.డబ్ల్యుసి నిపుణులు, పలు బృందాలు సందర్శించి పలు సూచనలు చేయడం జరిగింది. అదే విధంగా 2019వ సంవత్స రంలో గోవా ఎన్‌ఓసి(నేషనల్ ఇనిస్టిట్ ఆఫ్ ఓషనోగ్రఫీ నిపుణుల బృందం ప్లంజుపూల్ లోతుపై ఆండర్ వాటర్ సర్వే కూడా నిర్వహించడం జరిగింది. ఈక్రమంలోనే ప్లంజుపూల్ దగ్గర ఏర్పడ గోయ్యి వల్ల డ్యాం భద్రతకు ఇబ్బందులు ఏర్పాడుతునా ్నయని నిపుణుల బృందాలు ప్రభుత్వాలకు నివేదికలు ఇవ్వడం కూడా జరిగింది. ఈ నేపధ్యాంలోనే నీటిపారుదలశాఖ అధికారులతో కలసి బృందం డ్యాం ముందుబాగాన ప్లంజుపూల్ వద్ద ఏర్పడిన గుంతను పరిశీలించారు. ప్రతి ఏడాది డ్యాం గేట్లను తేరిచి దిగువకు నీటిని వదులుతుండడంతో గోయ్యి మరింత పెరుగుతుంది. అదేవిధంగా డ్యాం గేట్లు, నీటినిల్వల పరిస్థితి, తదితర అంశాలపై అడిగితెలుసుకున్నారు. ఈ నిపుణుల బృందం డ్యాంకు ఎటువంటి మరమత్తు పనులు చేయాల్సి ఉందన్న సూచనలపై కేంద్ర ప్రభుత్వం, ఏపి ప్రభుత్వం నిర్ణయం తీసుకోన్నుంది. జలాశయం ప్లంజుపూల్ వద్ద ఏర్పడిన గోయ్యి పనులను చేసేందుకు ప్రభుత్వాలు సంసిద్ధమవుతు న్నట్లు తెలుస్తుంది.

## శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయానికి రూ.19.84లక్షల ఆదాయం

**బనగానపల్లెరూరల్, ఏప్రిల్29, ప్రభాతవార్త:**
బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయంలో మంగళ వారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ లెక్కింపు కార్యక్రమం ఆలయ కార్యనిర్వహణాధికారిణి జి.కామేశ్వరమ్మ, దేవాదాయశాఖ తనిఖీ అధికారి శ్రీభరత్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో జి.కామేశ్వరమ్మ మాట్లాడుతూ అమ్మవారి హుండీ లెక్కింపు ద్వారా రూ.19,84,785ల నగదుతోపాటు 48.200గ్రాముల బంగారు వస్తువులు, 3.150కేజీల వెండి వస్తువులు వచ్చాయన్నారు. కాగా మార్చి 11.2025 నుండి ఏప్రిల్ 29.2025 వరకు హుండీ లెక్కించగా నగదుతో పాటు బంగారు, వెండి వస్తువులు హుండీ ద్వారా చేకూరాయన్నారు. ఈ కార ్యక్రమంలో ఆలయ అర్చకులు, నందవరం గ్రామీణ బ్యాంకు క్యాషియర్ వి.అఖిల్ మరియు నంద్యాల బాలాజీ సేవా సమితి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి గారి మేనల్లుడి.. విధ్వంసకాండ..!?



**నంద్యాల, ఏప్రిల్ 29, ప్రభాతవార్త ప్రతినిధి**
నంద్యాల జిల్లా కేంద్రంలో వైకాపా కౌన్సిలర్‌కు చెందిన వాటర్‌సరీ ్వసింగ్ సెంటర్‌ను ధ్వంసం చేశారు. మున్సిపల్ కార్యాలయం సమీపంలోని మసీదుభూమి ఆక్రమణకు యత్నించి మసీదు కమిటీ సభ్యులను ఈ అంశంలో మంత్రి మేనల్లుడు నోరు మెదపకుండ చేశారు. గుంతలమయం అయిన భూమిలో లక్షలాదిరూపాయలు వ్యయం చేసి చదును చేసి వాటర్‌సర్వీసింగ్ సెంటరును ఏర్పాటు చేసుకున్నారు. గత పాతికేళ్లుగా మసీదు భూమికి వైకాపా నేత సోదరుడు బాడుగ చెల్లిస్తున్నారు. ఇటీవల వాటర్‌సర్వీసింగ్ సెంటర్ నిర్వాహకుడిని పరుష పదజాలంతో మంత్రి మేనల్లుడు దూషించారు. పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదుచేసినా న్యాయశాఖ మంత్రి ఇలాఖాలో సామాన్యునికి న్యాయం దక్కలేదు. కోర్టులో కేసు నడుస్తున్నా దౌర్జన్యానికి మంత్రి మేనల్లుడు ముస్తాక్ అహమ్మద్ పాల్పడ్డారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానికేతరుడు మహబుబ్ నగర్‌కు జిల్లాకు చెందిన మంత్రి మేనల్లుడు ముస్తాక్ అహ్మద్ తీరుసై మసీదు కమిటీ, మైనార్టీ పెద్దలు పెదవి విరుస్తున్నారు. ముస్తాక్ అహమ్మద్ ఒత్తిడితో ఇటీవల వాటర్‌సర్వీసింగ్ సెంటరుకు విద్యుత్ సరఫరాను విద్యుత్ అధికారులు నిలిపివేశారు. కోట్ల విలువైన మసీదుభూమిని కొట్టేయడానికి మంత్రి మేనల్లుడు ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఘటనపై వైకాపా శ్రేణులు ఆందోళనకు సిద్దమవుతున్నారు. త్వరలో ఈ పరిణామాలపై బాధితుడు ప్రత్యక్షంగా మీడియా ముందుకు రాబోతున్నట్లు సమాచారం.

## శ్రీశైలం మల్లన్న హుండి ఆదాయం రూ.3.61కోట్లు



**శ్రీశైలంప్రాజెక్టు, ఏప్రిల్29, ప్రభాతవార్త**
శ్రీశైలం మల్లన్నక్షేత్రం హుండి లెక్కింపులు మంగళవారంనాడు జరిగాయి. హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.3,61,42,016/-ల నగదు రాబడిగా లబించింది. కాగా ఆలయ హుండిల రాబాడిని భక్తులు గత 28 రోజుల్లో సమర్పించడం జరిగింది. ఈ నగదుతో పాటు 105 గ్రాముల 400 మిల్లీగ్రాముల బంగారం, 4కజిల 860గ్రాముల వెండి లబించాయి. అదేవిధంగా 644-యుఎస్‌ఏ డాలర్లు, 50- సౌది అరేబియా రియాల్స్, 1-కువైట్ దినార్, 115-యూఏఈ దిరమ్స్, 670 యుకే పౌండ్, 54 సింగపూర్ డాలర్లు, 25-కెనడా డాలర్లు, 40-సౌత్ ఆఫ్రికా రాండ్స్, 5-ఘనా సీడీస్, 2000-సెంట్రల్ అఫ్రికా ఫ్రాంక్స్, 100-ఓమన్‌బైసా మొదలైన విదేశీ కరెన్సి కూడా ఈ హుండి లెక్కింపులో లబించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేప్పట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీశైలదేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు, డిఈఓ ఆర్.రమణమ్మ, అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.

## నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా శక్తివంచన లేకుండా కృషిచేస్తా

**– కో ఆపరేటివ్ మార్కెట్ సొసైటి చైర్మన్‌గా ఎన్నికైన వై నాగేశ్వర్‌యాదవ్**


**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 29, ప్రభాతవార్తః**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా శక్తివంచన లేకుండా కృషిచేస్తానని కో ఆపరేటివ్ మార్కెట్ సొసైటి చైర్మన్‌గా ఎన్నికైన వై నాగేశ్వర్‌రావు యాదవ్ పేర్కొన్నారు. ఈసందర ్భంగా టిడిపి పార్టీ కార్యాలయంలో పాల్గొ ్గని తెలుగుదేశం పార్టీ నాయకులకు, నా పేరు సూచించిన పోల్యూట్ బ్యూరో సభ్యులు కెఈ కృష్ణమూర్తికి, డోన్ శాసన సభ్యులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి ్డకి, మంత్రులు టీజీ భరత్‌కు, ఎన్ఎండి ఫరూక్‌కు, బీసీ జనార్ధన్‌రెడ్డికి, బీటి నాయుడు, ఎంపీ బస్తిపాటి నాగరాజుకు, మాజీ ఎమ్మెల్సీ కెఈ ప్రభాకర్‌కు, ఎమ్మెల్యేలు భూమా అఖిల ప్రియ , బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, గిత్తా జయసూర్య, బొగ్గుల దస్తగిరి, బివి జయనాగేశ్వర్‌రెడ్డి, గౌరు చరితారెడ్డి ్డకి టిడిపి జిల్లా అధ్యక్షులు పి తిక్కారెడ్డికి, పార్టీ ఇంచార్జీలు మీనాక్షినాయుడు, మల్లెల రాజశేఖర్‌కు, పార్టీ నాయకులకు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కార్యాలయం నందు పార్టీ నాయకులు పోతురాజు రవికుమార్, ధరూర్ జేమ్స్, సత్రం రామకృష్ణుడు, రెడ్డిపోగు బజారి మందా అఖీల్, మహేష్ గౌడ్, షేక్షావలి, శ్రీనివాసులు మొదలగు వారు వై నాగేశ్వర్‌రావు యాదవ్ గారికి శాలువ వేసి అభినందించారు.



# పట్టణం బయటనే పైపులైన్ వెళుతుంది -ఎమ్మెల్యే

**– పట్టణం నందనవనంగా మారుస్తా**

**నందికొట్కూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:**
ఓర్వకల్లు మండలానికి తీసుకెళ్ళే నీటి పైపులైన్లు పట్టణ బయట నుండే వెళుతుందని ప్రజలు ఆంధోళన చెందవలసిన పని లేదని గత పాలకుల నిర్లక్ష్యం వలనే ఈ పరిస్థితి ఏర్పడిందని నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య అన్నారు. మంగళవారం స్తానిక జైకిసాన్ పార్కులో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన పురపాలక సంఘం కౌన్సిల్ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు 13వ వార్డులో నీటి సమస్య లేకుండా పరిష్కారించానని, పట్టణంలో ఎక్కడ కూడా నీటి సమస్య రాకుండా చూడాలని అందుకు నావంతు సహాకారం అంధిస్తానని, అలాగే డంప్‌యార్డు ఏర్పాటు స్థలాన్ని పరిశీలించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నందికొట్కూరు మార్కెట్‌యార్డు నుండి జమ్మిచెట్టు వరకు కె.జి.రోడ్డుపై డివైడర్లు, లైటింగ్ ఏర్పాటు చేసి పట్టణాన్ని నందనవనంగా చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. పన్నులు వేయడంలో మున్సిపల్ అధికారులు ఇష్టానుసారంగా వేస్తున్నారని దీంతో చాల మంది ఇబ్బందులు పడుతున్నారని దీనిపై తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి కమీషనర్‌కు తెలిపారు. పట్టణంలో కుక్కల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురి అవుతున్నారని మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని కౌన్సిలర్ రవూఫ్ తెలిపారు. దీనిపై స్పంధించిన కమీషనర్ త్వరలో వాటిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ ఎస్.బేబి, వైస్ చైర్మన్ మొల్ల రబ్బాని, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు. ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా రూరల్ సి.ఐ. సుబ్రమణ్యం ఆధ్వర్యంలో గట్టి భంధోబస్తు ఏర్పాటు చేశారు.




# సివిల్ సప్లయి గోడౌన్‌లో ఆచిన్న బాస్‌దే.. హవా..!

- తూకాలు లేకుండ బియ్యం పంపిణీ
- ప్రశ్నిస్తే మీ ఇష్టం వచ్చిన వారికి చెప్పుకోండి అంటున్న ఆ చిన్నబాస్

**నియోజకవర్గంలోని ఆయా మండలకేంద్రాలకు సంబంధించిన రేషన్‌బియ్యాన్ని ఆలూరు గోడౌన్ నందు నిల్వచేస్తారు. అక్కడి నుంచి నాలుగు మండలాలైన హోళగుంద, హాలహర్వి, చిప్పగిరి, ఆలూరులకు ఈ గోడౌన్ నుంచే బియ్యం సరఫరా చేస్తారు. నెల చివరిరోజున స్టోర్‌డీలర్లు వారి వాహనాన్ని అక్కడికి తీసుకువచ్చి వారికి తగిన కేటాయింపు బియ్యాన్ని గోడౌన్ అధికారులు వారి అనుయాయులతో లోడు చేయిస్తారు. ఇక్కడే అసలైన తంతు ఉంటుందని పలువురు డీలర్లు పేర్కొంటున్నారు.**





**ఆలూరు రూరల్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :**
మంగళవారం నెరణికి గ్రామానికి చెందిన డీలరు రామన్నగౌడ్ అక్కడ ఉన్న చిన్నబాస్‌ను రేషన్‌బియ్యాన్ని 22వ వార్డుకు తరలించాలని అడిగారు. ఇక్కడ సిస్టం పనిచేయడం లేదని లోడు తరలించడానికి వాహనాలు లేవని చిన్న బాస్ అన్నారని రామన్నగౌడ్ తెలిపారు. అయితే గత 35సంవత్సరాలుగా తాను డీలర్‌షిప్ చేస్తున్నానని ఇలాంటి వ్యక్తిని ఎప్పుడు చూడలేదని, ప్రతి దానికి మామూళ్లు ఇచ్చుకోవలసి వస్తున్నదని ఆయన ఆరోపించారు. అదేవిధంగా కాటా వేయకుండ నేరుగా ప్యాకెట్లను తమకు సరఫరా చేస్తూ ప్యాకెట్ 46నుంచి 47కిలోలు వస్తుందని అయితే ఆయన 51కిలోలకు బిల్లు వేస్తున్నారని, ఇక్కడి నుంచి తీసుకువెళ్లిన బియ్యాన్ని రేషన్ షాపు వద్ద దించాలంటే అక్కడ క్వింటాలుకు రూపాయి హమాలీ చార్జీ చెల్లించాల్సి వస్తుందని, ఈ బిలు ్లను ప్రభుత్వం చెల్లించినప్పటికి ఆ బిల్లు మొత్తం చిన్నబాసు గారే తీసుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. అయితే ప్రతినెల ఈ చార్జీలు ఒక్కొ డీలరు షాపుకు రూ.1500 నుంచి రూ.2వేలు దాకా అవుతుందని, ఈ మొత్తాన్ని ప్రభుత్వం 20వతారీఖున చెల్లిసు ందని, సోమ్మును అడిగితే ఆయనకు ఎనలేని కోపంతో లారీలు లేవు సిస్టం పనిచేయడం లేదని సమాధానాలు చెబుతారని డీలర్లు అంటున్నారు. అంతే కాకుండ ప్రతినెల స్టాకు షార్టేజి రావడంతో మిగిలిన బియ్యం ఆయన వద్దనే కొనాలని హుకుం జారీచేస్తున్నార న్నారు. అయితే తాను ఒక వికలాంగుడిని అన్ని చూడకుండ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానంటే మీ ఇష్టం వచ్చిన చోట ఫిర్యాదు ఇచ్చుకోవచ్చునని, కలెక్టరుకు, జెసికి విలేకరుల దృష్టికి తీసుకువెళ తానంటే తనను ఎవరు ఏమి చేసుకోలేరు, మీ ఇష్టం వచి ్చన చోట చేప్పుకోవాలని ఆయన హుకుంజారిచేశారని డీలరు రామన్నగౌడ్ ప్రభాతవార్తకు తెలిపారు. ఈ విషయాన్ని పలుమార్లు ఆలూరు టిడిపి ఇంచార్జి వీరభద్రగౌడ్ దృష్టికి తీసుకువెళ్లగా రాతపూర్వకంగా ఆయనపై ఫిర్యాదు ఇస్తే తగుచర్యలు తీసుకుంటానని తెలియజేశారని రామన్నగౌడ్ తెలిపారు. గోడౌన్ ఆర్ఐ శివన్న వివరణ ఇస్తూ ఆ వివరాలన్ని కంప్యూటర్ ఆపరేటర్ చిన్నాను అడుగాలని సూచించారు. చిన్నాను అడుగగా మాకు నచ్చ్నట్లు మేం చేస్తాం, ఇక్కడ తూకాలు వేయం, ఇది ఎప్పటి నుంచో ఇక్కడ ఇలాగే జరుగుతుందని, ఇష్టమున్నా లేకున్నా డీలర్లు రేషన్ తీసుకోవచ్చునని, లేనట్లయితే తామేమి చేయలేమని నిర్లక్ష్యపు సమాధనమిచ్చారు. మాకు దీని గురించి సరిగా తెలియదని, ప్రతి మూటను తూకం చేయలేం, కాటా మిషన్ పనిచేయడం లేదని, ఇటు ఆర్ఐ, కంప్యూటర్ ఆపరేటర్ నిర్లక్ష్యపు సమాధానం ఇవ్వడంతో ఇక్కడ ఎంత అవినీతి జరుగుతుందో స్పష్టమవుతుందని. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఇటు గోడౌన్ ఆర్ఐ శివన్న కంప్యూటర్ ఆపరేటర్ చిన్నాపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని డీలర్లు కోరుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వారిపై చర్యలు తీసుకుంటారో లేదో అన్నది వేచి చూడాలి ్సందే.

## మహిళల ఆర్థిక స్వావలంబనకు.. తోడ్పాటు అందించండి

**– జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా**

**నంద్యాల, ఏప్రిల్ 29, ప్రభాతవార్త ప్రతినిధి**
మహిళలను పారిశ్రామికవేత్తలుగా ప్రోత్స హించి వారి ఆర్థికస్వావలంబనకు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి మెప్మా, మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో 2025-2026 ఆర్థిక సంవత్స ర మహిళల వ్యవస్థాపకత కార్యాచరణ ప్రణాళికపై జిల్లా కలెక్టరు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మెప్మా పిడి నాగశివలీల, పరిశ్రమల శాఖ జిఎం జవహర్‌బాబు, మున్సిపల్ కమీషనర్లు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు జి.రాజకుమారి మాట్లాడుతూ మహిళల ఆర్థికస్వావలంబనకు తోడ్పాటు నిచ్చి ప్రోత్స హించాలన్నారు. మహిళల అభ్యున్నతికి రాష్ట్రప్రభుత్వం ఎన్నో విధాలుగా చేయూత నిస్తుందన్నారు. జిల్లాలో హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్, ఫుడ్ సర్వీసెస్, రెంటల్ షాప్స్, సర్వీస్ సెక్టారు క్రింద 334 యూనిట్లు ఏర్పాటుచేసే అవకాశముందని కలెక్టరు తెలిపారు. ఇందులో జిల్లా కేటాయించిన 1747 యూనిట్లను నెలకొల్పేందుకు మెప్మా అధికారులు, మున్సిపల్ కమీషనర్లు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళల ఉత్పత్తులను ఎప్పటికప్పుడు ఓఎన్డీసి సైట్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. నంద్యాల జిల్లా అంటే ఒక ప్రత్యేక గుర్తింపు ఉండే విధంగా ఉత్పత్తులను తయారుచేసేలా మహిళలను ప్రోత్స హించాలన్నారు. అదే విధంగా అన్ని మున్సిపల్ ఏరియాల్లో ముని ్సపల్, మెప్మాసహకారంతో కలంకారీ క్లాత్ తెప్పించి మహిళలకు నైటీలు, పెట్టికోట్స్‌పై శిక్షణ ఇవ్వడం ద్వారా ఎక్కువ శాతం మహిళలకు ఉపాధి పొందే అవకాశం కలుగుతుందన్నారు. మెప్మా తృప్తి క్యాంటిన్ ఏర్పాటుచేయనున్న నేపథ్యంలో కలెక్టరేట్, అన్ని మున్సిపల్ ప్రాంతాల పరిధిలో ఏర్పాటుచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలకు బ్యాంకర్లు రుణాలు అందించడంలో ప్రత్యేక శ్రద్ద చూపాలని కలెక్టరు సూచించారు. అనంతరం ఓఎన్డీసి సైట్‌లో స్వయంసహాయక సంఘాల మహిళలు విక్రయించే 961 ఉత్పత్తులను కలెక్టరు ఆన్‌లైన్‌లో పరిశీలించారు.



# జీఓ 98 నిర్వాసితులను ఆదుకోవాలి

**: జనవాణిలో వినతిపత్రం అందజేసిన జనసేన ఇన్‌ఛార్జ్**

**నందికొట్కూరుటౌన్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంలో సర్వం కోల్పోయిన నిర్వాసితులకు జీఓ 98 అమలు చేయాలని, అదేవిధంగా మిడుతూరు మండలంలోని అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని నందికొట్కూరు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయ బాధ్యుడు నల్లమల రవికుమార్ శనివారం మంగళగిరిలో జనసేన పార్టీ ఏర్పాటు చేసిన జనవాణి కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఈ ప్రాంతంలో 42 గ్రామాలు పూర్తిగా నీట మునగడంతో ఆయా గ్రామాల ప్రజలు సర్వం కోల్పోయారన్నారు. బాధిత ప్రజలు చెట్టుకొకరు, పుట్టకొకరుగా సమీప ప్రాంతాలకు వలస వెళ్లారన్నారు. అయితే నీటి మునక గ్రామాల ప్రజలను ఆదుకునేందుకు 1983లో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం చొప్పున ఇవ్వాలని జీఓ 98ను విడుదల చేశారన్నారు. ఈ జీఓ అమలులో భాగంగా మొదటి విడతలో 986 మందికి ఔట్ సోర్సింగ్ లస్కర్ పోస్టులను 2000 సంవత్సరంలో కటాఫ్‌గా నిర్ణయించారన్నారు. అనంతరం 2005లో కటాఫ్ పెంచడం వల్ల మిగిలిన 674 కుటుంబాలకు ఎలాంటి ఉద్యోగాలు రాలేదన్నారు. నీటి మునక నిర్వాసితులు ఇప్పటికీ ఆ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తునే ఉన్నారన్నారు. కూటమి ప్రభుత్వం వెంటనే అర్హులైన నిర్వాసితులందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. అదేవిధంగా మిడుతూరు మండలంలోని అలగనూరు రిజర్వాయర్ మరమ్మతులకు నోచుకోక ఐదేళ్లుగా నిరుపయోగంగా ఉందని, వెంటనే నిధులు మంజూరు చేసి రిజర్వాయర్‌లో నీరు నిల్వ ఉంచేలా చర్యలు తీసుకోవాలని జనవాణిలో వినతిపత్రం సమర్పించామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గంగాధర్‌యాదవ్, కాకర్ల కిరణ్ పాల్గొన్నారన్నారు.



## కిశోర వికాసం సమ్మర్ స్పెషల్ క్యాంపెయిన్ పై అవగాహన కార్యక్రమం




**బనగానపల్లె, ఏప్రిల్29, ప్రభాతవార్త:** పట్టణంలోని ఎంపిడివో కార్యాలయ సమీపంలోని పొదుపు భవనంలో ఐసీడీఎస్ సీడీపీవో ఉమామహేశ్వరమ్మ అధ్యక్షతన కిశోరి వికాసం కార్య క్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో బి.వి.రమణ, సీడీపీవో ఉమామహేశ్వరమ్మలు మాట్లాడుతూ కిశోరి వికాసం సమ్మర్ స్పెషల్ క్యాంపెయిన్ కార్యక్రమంలో భాగంగా 15 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల పిల్లలను గ్రూప్‌లుగా చేసి వారికి విలేజి కమిటీ ద్వారా పిల్లలకు కౌమర దశ సాధికారిత కోసం విద్య, ఆరోగ్య, రుతు పరిశుభ్రత, పోషకాహారం, అక్రమ రవాణా, పీవోసీఎస్‌వో చట్టం, బాల్య వివాహ నిషేధ చట్టం, ఆత్మరక్షణ, యోగా మొదలైన వాటి పై పిల్లలకు వారు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం అడ్డాకుల శ్రీనివాసులు, ఐసీపీఎస్ కౌన్సిలర్ సునీల్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు లక్ష్మిశైలజ, సాలమ్మ, చిట్టెమ్మ, జమీలా, ఏఎన్ఎంఎస్, ఎంఎస్‌కెఎస్, వీవోఏఎస్, అంగన్‌వాడీ వర్కర్లు, సచివాలయ మహిళ సంరక్షణ అధికారులు, మండల సమాఖ్య లీడర్లు, డ్వాక్రా మహిళ గ్రామ సంఘాల యొక్క విలేజ్ ఆర్గనైజర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ నియామకాల్లో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలి




**నంద్యాల టెక్కె, 29 ఏప్రిల్, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా ఐఎంఎల్ డిపోలో హమాలీల నియామకాల్లో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయు, ప్రజాసంఘాల నాయకులు మంగళవారం నంద్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నా కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్‌కుమార్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యక్షులు తోటమద్దులు మాట్లాడుతూ మంత్రి ఫరూక్, మంత్రి తనయుడు కార్మిక చట్టాలను తుంగలో తొక్కి అక్రమ నోటిఫికేషన్ విడుదల చేయించి తమ అనుయాలకు కార్మికులుగా తీసుకోవడం దుర్మార్గ చర్య అన్నారు. అధికారం ఉంది కదా అని కార్మికుల కడుపు కొట్టాలనుకోవడం దారుణమని, అధికారులను అడ్డుపెట్టుకుని లక్షలాది రూపాయలు తీసుకుని అవినీతికి పాల్పడిన మంత్రి ఫరూక్ తమ అనుమాయిలతో చేస్తున్న ఆగడాలను సీఐటీయూ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఎలాంటి ఇంటర్వ్యూలు లేకుండా 36మంది కార్మికుల వద్ద లక్షలాది రూపాయలు వసూలు చేసినట్లు తమ వద్ద ఆధారాలున్నాయని బహిరంగ చర్చకు మంత్రి సిద్ధమా అంటూ వారు సవాలు విసిరారు. కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్న విధానాలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్రంలో ఎవరికి అన్యాయం జరిగినా న్యాయం చేయాల్సిన న్యాయశాఖ మంత్రి తన నియోజకవర్గంలోనే అన్యాయం చేయాలని చూస్తే అన్యాయశాఖ మంత్రిగా మిగిలిపోతారన్నారు. కార్మికులకు అన్యాయం జరుగుతూ ఉంటే చూస్తూ ఊరుకోబోమని కార్మికులకు న్యాయం జరిగేంతవరకు జిల్లా వ్యాప్త ఉద్యమాలకు చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాయకులు రామచంద్రుడు, కేఎండీ.గౌస్, వి.బాలవెంకట్, డి.లక్ష్మణ్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## గృహనిర్మాణాలను వేగవంతం చేయాలి

**- జిల్లా హౌసింగ్ పిడి చిరంజీవి**

**ఆలూరు రూరల్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**



గృహనిర్మాణాలు వేగవంతం చేసేందుకు కృషి చేయాలని హౌసింగ్‌శాఖ జిల్లా పిడి చిరంజీవి సూచించారు. మంగళవారం ఆలూరు ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలుచేస్తున్న హౌసింగ్ ప్రోగ్రాం గురించి లబ్దిదారులకు వివరించి గృహ నిర్మాణాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సిబ్బంది కూడ వారిని ప్రోత్సహించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన సాయాన్ని వివరించాలని సూచించారు. సమావేశంలో ఎంపిడిఓ మహబుబ్‌బాష, హౌసింగ్ డిఇ ఆదినారాయణ, ఎఇ గంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ అబివృద్ధికి అందరము కృషి చేస్తాం



**కోవెలకుంట్ల, ఏప్రిల్ 29,ప్రభాతవార్త**

కోవెలకుంట్ల మేజరు పంచాయతీ అబివృద్ధికి అందరము కృషి చేస్తామని సర్పంచు మెట్ల సరళ,ఈఓ ప్రకాశ్‌నాయకుడు అన్నారు. మంగళవారము కోవెలకుంట్ల మేజరు పంచాయితీ మీటింగుహాల్లో సర్పంచు మెట్ల సరళ అధ్యక్షతన సమావేశము నిర్వహించారు. ఇందులో కొందరు వార్డు మెంబర్లు పనుల తీరుపై అ పనులు ఇస్తున్న అదికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు గత మీటింగు పొందు పరచిన పనుల ఏమైనాయాని వాటిని అమలు చేయకుండనే కొత్త పనులు ఎలా చేస్తారని ప్రశ్నించారు.గత అజెండాలో పొందు పరచిన వాటిని ముందుకుగా పూర్తి చేయాలని కోరారు. దీనితో ఈఓ ప్రకాశ్‌నాయుడు మాట్లాడుతూ మంత్రి బిసి జనార్ధనరెడ్డి కృషితో అయన అదేశాల ప్రకారము అబివృద్ధిపనుల జాబితాను తయారు చేశామని మీరు చెప్పిన వాటిని కూడా అజెండాలో పొందు పరచి అందరి కృషితో అబివృద్ధి చేస్తామన్నారు. అలాగే తాను ఇక్కడకు రాక మునుపు కోవెలకుంట్ల అసుపత్రి, ఇతర ప్రాంతాలు అపరి శుభ్రత విలయతాండవము అడుతుండేదని దానిని నేను ఎలా చేశానో అక్కడి ప్రజలకు తెలుసని చెప్పారు. అలాగే మంత్రి గారి అదేశాల మేరకు వివిద కాలనీల్లో సిసిరోడ్డు మరియు కాలువలను ప్రతిపాదించామని చెప్పారు. అలాగే గ్రామ పంచాయతీ పరిదిలో పని చేసే కార్మికులకు అరోగ్యభీమా చేయించడానికి కూడా ప్రతిపాదించడముజరిగిందని చెప్పారు. అలాగే 2024-25 అర్థిక సంవత్సరముమార్చి 31నాటికి పన్ను వసూలు రూ 9465569 అలాగే పన్నులుకాకుండా ఇతరరాబడి రూ 1,7433967గాను మొత్తం గ్రామపంచాయితీకి నూ 2024-25 అర్థిక సంవత్సరము రాబడి 26899436 రూపాయలు మొత్తం 97శాతము వున్నదని తెలిపారు. సర్పంచు మాట్లాడుతూ గ్రామంలో జరిగే జరిగే వాటికి అందరి సమిష్టి కృషితో ముందుకు సాగుదామని చెప్పారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచు జి.సూర్యనారాయణరెడ్డి వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## పరిపాలన అధ్యక్షురాలు బి దేవికా రాణి

**కర్నూలు విద్య, ఏప్రిల్ 29, ప్రభాతవార్తః**



ఇచ్చిన ప్రతి పనిని సమర్ధవంతంగా నిర్వహించి క్లస్టర్ యూనివర్శిటి కెవిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి పాటుపడిన మహిళా వైస్ ప్రిన్సిపాల్ డా.బి దేవికారాణి అని రాయలసీమ యూనివర్శిటి వీసి, క్లస్టర్ యూనివర్శిటి ఇంచార్జీ ఆచార్య వి వెంకట బసవరావు పేర్కొన్నారు. మంగళవారం క్లస్టర్ యూనివర్శిటి కెవిఆర్ ప్రభుత్వ మహిళా కళాశాల సిబ్బంది క్లబ్ ఆధ్వర్యలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి దేవికారాణి సేవా విరమణ (సూపర్‌న్యూయేషన్) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా క్లస్టర్ యూనివర్శిటి ఇంచార్జీ వీసి ఆచార్య వి వెంకట ప్రసాద్‌రావు హాజరయ్యారు. ఈసందర్భంగా వీసీ మాట్లాడుతూ బి దేవికారాణి తన సర్వీసులు ఎక్కడ రాజీపడింది లేదని ఇచ్చిన ప్రతి పనిని సమర్ధవంతంగా నిర్వహిస్తు ఉత్తమ అధ్యాపకులుగా మంచి పేరు సంపాదించారని కొనియాడారు. తన శేష జీవితం సంతోషంగా గడపాలని, అయురారోగ్యాలతో ఉండాలని కోరారు. క్లస్టర్ యూనివర్శిటి రిజిష్టర్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనేది వయసుతో పాటు శరీరానికి మాత్రమేనని కానీ మనసుకు కాదని మనసు ఎప్పుడు ప్రశాంతంగా ఉత్సాహంగా ఉండాలని అలా ఉన్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రిన్సిపాల్ డా.వివిఎస్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగంలో చేరిన రోజే రిటైర్మంట్ రోజు కూడ తెలుస్తుందని ఇది ప్రతి అధ్యాపకుడికి సర్వసాధారణం అన్నారు. వెంకటరమణారెడ్డి, మైకెల్ డేవిడ్, పావని, సునీత, డా.నాగరాజు శెట్టి, డా.ఎస్ఎం బాషా, రిటైర్డు ప్రిన్సిపాల్ రమణయ్య తదితరులు ప్రసంగిచారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు విశిష్ట అతిధులు పాల్గొని డా.బి దేవికారాణి భవిష్యత్తు జీవితానికి శుభాకాంక్షలు తెలిపారు.

## కనెక్టింగ్ విత్ కేర్ నినాదంతో ప్రజలలోకి బిఎస్ఎన్ఎల్




**నందికొట్కూరు,ఏప్రిల్ 29,ప్రభాతవార్త:**

ఏప్రిల్ నెలను వినియోగదారుల సేవ మాసంగా బావించి కనెక్టింగ్ విత్ కేర్ నినాదంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అంధించేందుకు బిఎస్ఎన్ఎల్ చర్యలు చేపట్టిందని అసిస్టెంట్ జనరల్ మేనేజర్ జి.నారాయణస్వామి తెలిపారు. మంగళవారం పట్టణంలోని పొట్టి శ్రీరాములు సర్కిల్ సమీపంలో ఏర్పాటు చేసిన రోడ్‌షోలో వినియోగదారులకు బిఎస్ఎన్ఎల్ అందిస్తున్న సేవలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం టెలికాం రంగ సంస్థ బిఎస్ఎన్ఎల్‌ను మరింత ప్రజలకు చేరువ చేసేందుకు వివిధ ప్రాంతాలలో కస్టమర్ సర్వీస్ క్యాంపులను ఏర్పాటు చేసి ప్రజల నుండి వచ్చే సలహాలు సూచనలు తీసుకుంటూ వినియోగదారుల సమస్యలు పరిష్కారిస్తున్నట్లు ఆయన తెలిపారు.. ఎఫ్ టి టి హెచ్ సర్వీసులో కొత్తగ డిస్కౌంట్ ఆఫర్లు ఉన్నాయన్నారు. బిఎస్ఎన్ఎల్ భారత్ ఫైబర్ ఇంటర్నెట్ సర్వీసులో అధ్భుతమైన ప్రత్యేక డిస్కౌంట్‌లను ప్రవేశ పెట్టారని, ఫైబర్ బేసిక్ నియో 449ప్లాన్ మరియు ఫైబర్ బేసిక్ 499 ప్లాన్ తీసుకున్న వారికి మొదటి నెలలో ఉచచితంగా సర్వీసులను పొందిఇ తర్వాత మూడు నెలల వరకు రూ.50లు మరియు రూ.100లు డిస్కౌంట్ పొంద వచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ సబ్ డివిజనల్ ఇంజనీర్ టి.వెంకటేశ్వర్లు, ఎస్.డి.సుదీర్‌బాబు, జెటిఓ బుజ్జయ్య, సిబ్బంది పిచ్చయ్య, శ్రీనువాసులు, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీకి పాము కాటు

**పత్తికొండ,ఏప్రిల్ 29,ప్రభాతవార్త:** మండల పరిధిలోని దూదెకొండ గ్రామానికి చెందిన కాశీం అనే ఉపాధి కూలీ పని చేస్తుండగా పాముకాటుకు గురి అయ్యాడు. వెంటనే చికిత్స నిమిత్తం అతనిని పత్తికొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎం.పి.పి..నారాయణదాసు, దూదెకొండ ఎం.పి.టి,సి.కోలంట్ల వీరన్న, ఈసి జిలాన్ ఆస్పత్రికి పాముకాటుకు గురైన కాశీంను పరామర్శించి అతనికి మెరుగైన వైద్యం అంధించాలని డాక్టర్‌ను కోరారు. ప్రస్తుతం ఆయన కోలుకుంటున్నట్లు వారు తెలిపారు.



## నెల్లిబండలో ముమ్మరంగా సీసీ రోడ్డు పనులు

**- రోడ్డు పనులను పరిశీలించిన మాజీ సర్పంచ్**

**దేవనకొండ, ఏప్రిల్29, ప్రభాతవార్త;** మండలంలోని నెల్లిబండ గ్రామంలో మంగళవారం ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డును గొల్ల రంగన్న ఇంటి నుంచి బోయ నాయుడు ఇంటి వరకు రూ.8 లక్షలతో వేసినట్లు టీడీపీ నాయకుడు, మాజీ సర్పంచ్ మల్లికార్జునగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌డీయే కూటమి ప్రభుత్వంలో గ్రామాభివృద్ధి కోసం తనవంతుగా కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ ఉదయ్‌కుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకటప్పనాయుడు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## వీరాయిపల్లెలో పెద్దమ్మ జాతర

బేతంచెర్ల, ఏప్రిల్29, ప్రభాతవార్త: మండల పరిధిలోని వీరాయిపల్లెలో గ్రామదేవత పెద్దమ్మ జాతర మంగళవారం అర్థరాత్రి నుండి ప్రారంభమవుతుందని గ్రామ పెద్దలు తెలిపారు. వివిధ రూపాల్లో భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందన్నారు. 30వ తేదిన భారీ ఎత్తున బోనాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

## బాల్య వివాహాలను నివారంచడంలో ప్రతి ఒక్కరు బాధ్యత చేపట్టాలి

**: బాల్య వివాహాలు చట్టరీత్య నేరం**

**ఆత్మకూరు,ఏప్రిల్29,ప్రభాతవార్త:** బాల్య వివాహాలను నివారించడంలో ప్రతి ఒక్కరు బాధ్యత చేపట్టాలని డిఎల్డీఓ శ్రీనివాసరావు, ఎంపిడిఓ సుబ్రహమణ్యం, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శివకుమారి, హెల్త్ ఎడ్యుకేటేడ్ ధనలక్ష్మిలు అన్నారు. మంగళవారం ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ బాల్య వివాహాల పట్ల గ్రామాలలో పెద్ద ఎత్తున్న ప్రచారం నిర్వహించాలని బాల్య వివాహాలు చేసినట్లయితే వారిపై కేసులు నమోదు చేస్తారని హెచ్చరించాలన్నారు. కిషోర్ వికాస్ సంబందించిన 11 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలలోపు వారికి వివిద అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రధానంగా నేడున్న చట్టాలపై వారికి అవగాహన కలిగించడం ఆ చట్టాల వల్ల వారికి కలిగే ప్రయోజనాలు వివరించాలని వారన్నారు. గ్రామాలలో పిల్లలకు ప్రత్యేకంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో అంగన్‌వాడి సిబ్బంది, ఆశా వర్కర్స్, మహిళ పోలీసులు, హెల్త్ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థ కార్యకర్తలు, పాల్గోన్నారు.



## కర్ణాటక మద్యం తరలిస్తే జైలుకే..

**- ఎక్సైజ్ సీఐ ఎస్.కె.జె. సైదులే హెచ్చరిక**
**- కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్**
**- మోటార్ సైకిల్, 144 కర్ణాటక టెట్రా ప్యాకెట్లు స్వాధీనం**

**ఆదోనిరూరల్, ఏప్రిల్29, ప్రభాతవార్త:** కర్ణాటక మద్యం తరలిస్తే జైలుకు పంపుతామని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ ఎస్.కె.జె. సైదులే హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌతాళం మండలంలోని బదినేహాళ్‌కు చెందిన కిందిగేరి ఈరన్న అనే వ్యక్తి మంగళవారం అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తూ పట్టుబడ్డాడని చెప్పారు. సదరు వ్యక్తి వద్ద నుంచి టీవీఎస్ మోటార్ సైకిల్, 144 కర్ణాటక టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యం సరఫరా చేసినా, అమ్మినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.



## నేటి నుండి సయ్యద్ షా వలి దర్గా ఉరుసు

**బేతంచెర్ల, ఏప్రిల్29, ప్రభాతవార్త:** పట్టణ సమీపంలోని డోన్ రోడ్డులో కొలువైన సయ్యద్ షా వలి దర్గా ఉరుసు ఈనెల 30వ తేది నుండి ప్రారంభం కానుందని దర్గా కమిటీ ప్రతినిధులు మంగళవారం తెలిపారు. 30వ తేది బుధవారం రాత్రి పట్టణంలోని గౌరిపేట నుండి గంధం కార్యక్రమం పకీర్ల బృందం ఖవ్వాలి మేళతాళాల మధ్య దర్గాకు చేరుతుందన్నారు. అనంతరం స్వామివారి గంధం ఎక్కించడం జరుగుతుందన్నారు. మే 1వ తేది ఉరుసు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. భక్తులు స్వామివారి ఉత్సవాల్లో పాల్గొని కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.



## 3 నుంచి సద్గురు శ్రీ కాశిరెడ్డినాయన 19వ వార్షికోత్సవాలు

**దేవనకొండ, ఏప్రిల్29, ప్రభాతవార్త:** మే 3వ తేదీన మండలంలోని తువ్వదొడ్డి గ్రామంలో సద్గురు శ్రీ కాశిరెడ్డి నాయన 19వ వార్షికోత్సవ ఆరాధనోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రామపెద్దలు మంగళవారం తెలిపారు. 2వ తేదీన ట్రాక్టర్ ట్రాలీతో రివర్స్ గేర్‌తో తోలడం పోటీలు ఉంటాయన్నారు. ఇందులో గెలిచిన విజేతలకు మొదటి బహుమతి రూ.5 వేలు, రెండో బహుమతి రూ.3 వేలు, మూడో బహుమతి రూ. 2 వేలు అందిస్తామన్నారు. అలాగే 3వ తేదీన గిరకబండి పోటీలు ఉంటాయని, ఇందులో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.20 వేలు, రెండో బహుమతి రూ.15 వేలు, మూడో బహుమతి రూ.10 వేలు, నాలుగో బహుమతి రూ.5 వేలు, ఐదో బహుమతి రూ.2500 చొప్పున అందిస్తామన్నారు. 4వ తేదీన రాతిదూలం (బండలాగుడు) పోటీలు ఉంటాయని, ఇందులో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.40 వేలు, రెండో బహుమతి రూ.30 వేలు, మూడో బహుమతి రూ.20 వేలు, నాలుగో బహుమతి రూ.10 వేలు, ఐదో బహుమతి రూ.10 వేలు చొప్పున అందిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 9618876416, 8247726999, 9603929221 నంబర్లను సంప్రదించాలన్నారు.

## ఆర్డీటీ ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టాలి

**- ఆర్డీటీ సేవలు యదావిధిగా కొనసాగించాలి**
**- ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం, ఏఐటీయూసీ నాయకులు డిమాండ్**

**దేవనకొండ, ఏప్రిల్29, ప్రభాతవార్త;** ఆర్డీటీ ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టాలని, ఆర్డీటీ సేవలు యదావిధిగా కొనసాగించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి.వీరశేఖర్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎం.నరసారావులు అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ 1969లో విన్సెంట్ ఫెర్రర్, అన్నే ఫెర్రర్ దంపతులచే రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) అనంతపురం జిల్లాలో స్థాపించబడిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేదరికం, బాధలు, అన్యాయాలను నిర్మూలించడానికి సమాన అవకాశాలు, సంపదను అందరికీ అందించడానికి సంస్థను ప్రారంభించారన్నారు. పేదలకు ఇళ్లను నిర్మించడం, పేద విద్యార్థుల చదువుకు భరోసా కల్పించడం, స్కాలర్‌షిప్‌లను అందించిందన్నారు. వివిధ దేశాల నుంచి అందే ఆర్థిక సహాయానికి సంబంధించి ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ పునరుద్ధరించేవిధంగా తగు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో ఏపీ రైతుసంఘం మండల సీనియర్ నాయకులు తిమ్మప్ప, సీఐటీయూ మండల కార్యదర్శి అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు యూసుఫ్‌బాషా, ఏపీ రైతుసంఘం మండల కార్యదర్శి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు కల్తీలేని ఆహారం అందించే విదంగా చొరవ తీసుకోవాలి

**: ఆత్మకూరు పట్టణంలో పండ్ల గోడౌన్‌లను ఆకస్మిక తనీఖీ**
**: పుడ్‌సేప్టి అధికారి కాశీం వలి, వెంకటరాముడు, మున్సిపల్ కమీషనర్**
**: కార్పేట్ వేసి మామిడి పండ్లను పాకానికి చేస్తే చర్యలు తప్పవు**


**ఆత్మకూరు,ఏప్రిల్29,ప్రభాతవార్త:** ప్రజలకు కల్తీలేని ఆహారం అందించే విదంగా అధికార యంత్రాంగం చొరవ తీసుకోవాలని పుడ్‌సేప్టి అధికారి కాశీం వలి, వెంకటరాముడు, మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబులు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని పుడ్‌సేప్టి అధికారుల ఆధ్వర్యంలో పండ్ల గోడౌన్‌లను ఆకస్మికంగా తనీఖీ చేశారు. ఈ సందర్బంగా అధికారులు మాట్లాడుతూ ప్రజలకు కల్తీలేని ఆహారం అందిస్తే ఆరోగ్య జాగ్రత్తలు మెరుగుగా ఉంటాయని గుర్తు చేశారు. ముఖ్యంగా మామిడిపంట్లను కార్పేట్ ద్వారా పాకానికి వేస్తే కఠినమైన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు. హోటల్స్‌లో నాణ్యమైన ఆహార పద్దార్థాలను తాజాగా కస్టమరులకు అందించే విదంగా చొరవ తీసుకోవాలన్నారు. రంగులు వేసి కల్తీ ఆహారం అందించిన్నట్లు సమాచారం వస్తే ఆ హోటల్స్‌పై చర్యలు తీసుకోక తప్పదని గుర్తు చేశారు. తాజాగా ఉన్న చికెన్, మటన్, చేపలతో పాటు అధికారులు సూచించిన ఆదేశాలతోనే హోటల్స్‌లో నియమ నిబందనలు పాటించాలన్నారు. ప్రిజులలో నిల్వ చేసి కస్టమరులకు పుడ్ అందించే విషయంలో నిర్లక్ష్యం చేస్తే పుడ్ సేప్టి అధికారుల ఆద్వర్యంలో దాడులు శరవేగంగా కొనసాగించి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రకృతితో పండే ఫలాలను కల్తీ చేసి వ్యాపారంగ మలుచుకునే వ్యాపారులపై ప్రత్యేక చర్యలు తీసుకునే విదంగా మున్సిపల్ అధికార యంత్రాంగం పనిచేయాలని పుడ్‌సేప్టి అధికారులు అదేశించిన్నట్లు తెలిపారు. మామిడి, అరటిపండ్లు, పుచ్చకాయాలు ఇతర పండ్ల ఫలాలను కల్తీ చేయరాదని వివరించారు. వీరి వెంటా ఆత్మకూరు ఇంజనీరింగ్ విబాగం అధికారి ఏఈ సాహిద్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గోన్నారు.



## శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్29,ప్రబాతవార్త**

లోక కల్యాణం కోసం దేవస్థానం మంగళవారంనాడు ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి)వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్టి తిధి రోజులలో శ్రీసు బ్రహ్మణ్య స్వామివారికి ఈ విశస్త్ర అభిషేకం మరియు పూజదికాలు దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజల జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉధ్యోగ, వ్యాపార,వ్యవహారాలలో అటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి .సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు,గ్రహపీడలు,దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి.అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లబిస్తుందని చెప్పబడుతోంది. సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలతో,పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ముఖ్యంగా వివిధ పళ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.



## శనగలబసవన్న స్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్29,ప్రభాతవార్త**

లోక కల్యాణం కొసం దేవస్థానం మంగళవారంనాడు ఆలయ ప్రాంగణంలోని నందీశ్వరస్వామిక ి(శనగల బసవన్న స్వామివారికి)విశేషార్చనలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది.ప్రదోశకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరిగింది.ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌబాగ్యాలతో విలసిల్లాలని ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,పాడి సమృద్ధిగా ఉండాలని అన్ని సామాజికవర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండింతులు సంకల్పాన్ని చెప్పడం జరిగింది.అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతి పూజను జరిపించబడింది.ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ మరియు మల్లికగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహించారు.తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించడం జరిగింది.తరువాత నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరిగింది.చివరగా స్వామికి నివేదన సమర్పించబడింది.

# ఉపాది వేతనదారులకు ప్రతి రోజులక్ష పని దినాలు కల్పించండి

## కేటాయించిన లక్షాలపై ప్రత్యేక దృష్టి సారించండి




**నంద్యాల, ఏప్రిల్ 29,ప్రభాతవార్తప్రతినిధి** ంగ్రామీణ ఉపాది హామీ పథకము కింద వేతనదారు లకు ప్రతి రోజు లక్ష పనిదినాలు తప్పనిసరిగా కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరుజి.రాజకుమారి యంపిడిఓలను అదేశించారు. కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి ఉపాది హామీ లక్ష్యాలపై జూమ్ కాన్ఫరెన్సు ద్వారా కలెక్టరు సమీక్ష నిర్వహించారు. ఈకాన్ఫరెన్సులో డ్వామా పిడి వెంకటసుబ్బయ్య, పాల్గొన్నారు. ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ ఉపాది హామీ పథకము కింద వేతనదారుకలు ప్రతి రోజు లక్ష పనిదినాలు కల్పించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబందిత క్షేత్ర స్థాయి అదికారులను అదేశించారు. అత్మకూరు నందికోట్కూరు, వెలుగోడు,పగిడ్యాలమండలాల్లో తక్కువ వేజ్‌రేటు రావడము జరిగిందన్నారు.అదే విదముగా బేతంచెర్ల,బనగానపల్లె మండలాల్లోఉపాది లక్ష్యాల సాదనలోతక్కువ పురోగతి ఉందన్నారు.అవుకు, నందికోట్కూరు మండాల్లో ఉపాది వేతనదారుని సగటు కూలి అదిక శాతం సాదిస్తుటే కొత్తపల్లె,వెలుగోడు పాములపాడు, మండలాలు తక్కువ రేటు రావడానికి గల కారణాలు ఏమిటని కలెక్టరు ప్రశ్నించారు. పనులకు హాజరైన ఉపాది హామీ వేతనదారుల నమోదు చర్యలు చేపట్టి చెల్లింపు కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టరు అదేశించారు. కేటాయించిన లక్ష్యాలపై మూడు నెలలు కష్టపడి పని చేస్తే మంచి పురోగతి సాదించవచ్చుని కలెక్టరు తెలిపారు. ఫారం ఫాండ్సకు సంబందించి 2500మంజూరు కాగా 2008 గ్రౌండింగు చేయడం జరిగిందన్నారు. సంజామల, కొత్తపల్లె మండలాల్లో తక్కువ పురోగతి సాదించారని త్వరిగతిన పూర్తి చేయా లన్నారు. అదే విదముగా అన్ని ఫార్ మ్ఫాండ్సను గురువారము నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పశువుల నీటి తొట్లకు సంబందించి 637 మంజూరు కాగా అందులో 227 మాత్రమే పూర్తిఅయ్యాయని కొత్తపల్లె, ఉయ్యాలవాడ,పాములపాడు, దొర్నిపాడు, మండలాల్లో తక్కువ పురోగతి సాదించారని ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనులుపూర్తి చేపసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పశువుల షెడ్సకు సంబందించి దొర్నిపాడు, శిరువెల్ల మండల్లో కేఊడా పురోగతి సాదించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నీటి తొట్లు, పశవుల నీటి తోట్లు పశువుల షెడ్సపై దృష్టి సారించిందని కావున లక్ష్యాలపై ప్రత్యేర దృష్టి పెట్టాలని అదేశాలు జారీ చేశారు.

# పగిడ్యాల గ్రంథాలయంలో రెండవ రోజు వేసవి పునశ్చర కార్యక్రమం



**పగిడ్యాల, ఏప్రిల్ 29,ప్రభాతవార్త :** పగిడ్యాల గ్రంథాలయంలో మంగళవారం రెండవ రోజు విద్యార్థులకు గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ వేసవి పునశ్చరణ కార్యక్రమము నిర్వహించారు. విద్యార్థులు ఉదయం 8గంటల నుండి 9గంటలవరకు కథల పుస్తకాలు చదువుకున్నారు. "బామ్మ చెప్పిన బంగారు నీతి కథలు " లోని తెలివైన కాకి అనే కథను గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ చదివి దానిలోని నీతిని వివరాంచారు. ఇంగ్లీషు గ్రామర్ లోని ఫార్టాప్ స్పీచ్ అనే టాపిక్ ను బి.మల్లేశ్వరరావు (ఎంఎ,ఇంగ్లీషు) విద్యార్థులకు నోట్స్ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులను ఇంగ్లీషు పదాల స్పెలింగ్‌ను అడిగి తెలుసు కున్నారు. విద్యార్థులు టీచర్ అడిగిన పదాలకు స్పెల్లింగ్ భాగా చెప్పారు. విద్యార్థులు క్యారమ్స్, క్రికెట్ ఆటలు ఆడుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీపాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ విద్యార్థులకు చాక్‌లెట్స్, అదేవిధంగా నోట్ బుక్స్‌పెన్నులు అందజేశారు.

# కిషోరి వికాసం సమ్మర్ కాంపెయిన్ ప్రొగ్రాంపై అవగాహన



**రుద్రవరం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన రుద్రవరం మండల పరిషత్ సమావేశ భవనం నందు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జి.లక్ష్మీదేవి ఆధ్వర్యంలో కిషోరి వికాసం సమ్మర్ కాంపెయిన్ ప్రొగ్రాం విలేజి లెవెల్ కమిటీ మెంబర్లకు మే 2నుంచి జూన్ 10వరకు జరగబోయే షెడ్యూలు గురించి, కిషోరబాలికల గ్రూపు ఏర్పాటుగురించి మంగళవారం అవగాహన కల్పించారు. కమిటీ సభ్యుల భాధ్యతలను గురించి సిడిపిఓ తేజోశ్వరి, ఎంపిడిఓ భాగ్యలక్ష్మి తెలియజేశారు. ఈ సమావేశంలో మహిళాపోలీసులు, ఎఎన్ఎంలు, ఆశవర్కర్లు,విఓఏలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మిక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుందాం

**ఆస్పరి,ఏప్రిల్ 29,ప్రభాతవార్త:**




ప్రపంచ కార్మికుల 139వ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుందామని సిఐటియు నాయకులు గౌరవ అధ్యక్షుడు బాలకృష్ణ, మండల కార్యదర్శి రామాంజనేయులు పిలుపు నిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని సుందరయ్య భవనంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతు ప్రంచ కార్మికుల దినోత్సవంలో సిఐటియు కార్మికులు, ఆశ, అంగన్వాడీలు, ఐకెపి,విధ్యుత్ కార్మికులు,ఆటో యూనిఇయన్ కార్యకర్తలు,రైతు వ్యవసాయకూలీలు పాల్గొని ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్గో కార్మిక కర్షకవ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగరాజు,ఏసన్న తదితరులు పాల్గొన్నారు.

# మే నెలంతా అంగన్‌వాడీలకు సెలవులు ఇవ్వాలి

**వెల్దుర్తి,ఏప్రిల్29,ప్రభాతవార్త**



మే నెలంతా అంగన్‌వాడీలకు సెలవులు ఇవ్వాలని ఏపి అంగన్‌వాడీవర్కర్స్ అండ్ హెల్పర్స్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జె.లలిత,జిల్లా అధ్యక్షురాలు చాందినీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వెల్దుర్తి ఐసిడిఎస్ ప్రాజెక్టులో మంగళవారం వారు మండల నాయకులతో కలిసి సిడిపిఓ లూక్‌ను మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలసంజీవని 2.0,ఈకేవైసి,ఓటీపిలు తీసివేయాలన్నారు.ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు,అంగన్‌వాడీ చిన్నారులకు వేసవి సెలవులు ఇవ్వాలని రూరల్ ప్రాంతాలలో చిన్నారులకు పాదరక్షలు ఉండవని,తల్లులకు సైతం తమ చిన్నారులకు సెలవులు ఇవ్వాలని అడుగుతున్నారన్నారు.చాలా సెంటర్లలో ఫ్యాన్‌లు లేవన్నారు.దేశవ్యాప్తంగా మే 20వ తేదిన నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెలోఅంగన్‌వాడీ వర్కర్లు,హెల్పర్లు,పాల్గొని ప్రధాన సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏపి అంగన్‌వాడీవర్కర్స్ అండ్ హెల్పర్స్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జె.లలిత,జిల్లా అధ్యక్షురాలు చాందినీ,నాయకులు సురేఖ,సునీత,నాగలక్ష్మీ,నీలవేణి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌కు రెండు ఎసిలు, 5వాటర్ డిస్పెన్సర్లు

**– జిల్లా కలెక్టరుకు అందజేసిన కెనరా బ్యాంకు అధికారులు**

**నంద్యాల, ఏప్రిల్ 29, ప్రభాతవార్త ప్రతినిధి**



కార్పొరేట్ సామాజిక బాధ్యత క్రింద కెనరాబ్యాంక్ అధికారుల బృందం జిల్లా కలెక్టరు జి.రాజకుమారికి ప్రజల సౌకర్యార్థం రెండు ఏసిలు, 5వాటర్ డిస్పెన్సర్లు అందజేశారు. కలెక్టరు చాంబరులో జిల్లా కలెక్టరు జి.రాజ కుమారి, జాయింటుకలెక్టరు సి.విష్ణుచరణ్‌లకు ప్రజల సౌకర్యార్థం ఏసిలు, డిస్పెన్సర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు లీడ్ డిస్టిక్ మేనేజర్ రామచంద్ర, నంద్యాల కెనరా బ్యాంక్ చీఫ్‌మేనేజర్‌లు సుబోధ్, టి.అనంత్, రాకేష్‌రంజన్, కర్నూలు బ్రాంచి డివిజనల్ మేనేజర్ సురేష్‌కుమార్, నంద్యాల మెయిన్ బ్రాంచి ఆఫీసర్ శివశంకర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు జి.రాజకుమారి మాట్లాడుతూ కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద కెనరా బ్యాంకు అధికారుల బృందా జిల్లా కేంద్రానికి పరికరాలు అందజేయడం సంతోషదాయకమంటూ కెనరా బ్యాంకు అధికారులకు అభినందనలు తెలిపారు. వేసవి ఉష్ణోగ్రత దృష్ట్యా కలెక్టరేట్‌లోని విజిటర్స్ లాబిన్‌లో ప్రజలకు వేసవి తాపాన్ని తగ్గించేందుకు ఒక టవర్ ఏసితో సాధారణ ఎసిసి ఏర్పాటుచేస్తామని తెలిపారు. అలాగే పిజిఆర్ఎస్ హాలులో 5వాటర్ డిస్పెన్సర్లను అర్జీదారుల దాహార్తిని తీర్చేందుకు వినియోగిస్తామని కలెక్టరు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్, సెక్షన్ సూపరిండెంట్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా నిర్వహించే ర్యాలీని విజయవంతం చేయండి



**వెలుగోడు, ఏప్రిల్ 29, ప్రభాతవార్తః** మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా బుధవారం నిర్వహిస్తున్న ర్యాలీని జయప్రదం చేయాలని జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మౌలాన జావాద్ అహమ్మద్ పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మైనార్టీలను అణిచివేయాలనే ఉద్దేశంతో దేశంలో ఇలాంటి చట్టాలు తెస్తుందన్నారు. ఈర్యాలీని పాఠశాల బస్టాండ్ మర్కస్ మసీదు నుండి ప్రారంభమై మదిన సెంటర్ వరకు కొనసాగుతుందన్నారు. మదిన సెంటర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టి అక్కడి నుండి తహశీల్దార్ కార్యాలయం చేరుకొని తహశీల్దార్‌కు మెమోరాండం సమర్పించడం జరుగుతుందన్నారు. కావునా వెలుగోడు మండల పట్టణ ప్రజాస్వామ్య వాదులు యువకులు భారీ ఎత్తున పాల్గొని ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కో కన్వీనర్లు మౌలాన, మహబూబ్ రహిమాన్, హిదాయత్ అలిఖాన్, ఇలియాస్ ఖాన్, రఫీ, సబీర్ వుశేన్, వలి, టైలర్ సయ్యద్, మహమ్మద్ ఖాన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలను అరికట్టాలి:ఎంపిడిఓ



**చాగలమర్రి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

బాల్యవివాహాలు జరుగకుండ చూడాలని ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్ కోరారు. మంగళవారం స్థానిక మండలపరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో బాల్యవివాహాలు, కిశోరవికాసం, వ్యక్తిగత పరిశుభ్రత, తదితర అంశాలపై ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుశీల ఆధ్వర్యంలో అంగన్‌వాడీ, జిఎంఎస్‌కె, ఆరోగ్య, ఆశ, పొదుపులక్ష్మీ మహిళలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ బాల్యవివాహాల నివారణకు, ప్రతి బాలిక బడికి వెళ్లేలా ప్రోత్సహించాలని తెలిపారు. వారికి ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలు, బాల్యవివాహాలు నిర్వహిస్తే చట్టపరంగా తీసుకునే చర్యలు, శిక్షలను గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్‌సూపర్‌వైజర్ రామలింగారెడ్డి, అంగన్‌వాడీ, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు, జిఎంఎస్‌కెలు పాల్గొన్నారు.

# నాటుసారా విక్రయించే వ్యక్తిపై కేసు నమోదు



**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 29, ప్రభాతవార్తః** దిన్నెదేవరపాడు గ్రామానికి చెందిన ఎర్రమలకు సదరు సారాను తరలించే ఉద్దేశంతో తీసుకెళ్తున్నారని తెలిసి దిన్నెదేవరపాడు సంబంధిత నాటుసారా విక్రయించే వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని కర్నూలు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు పేర్కొన్నారు. తదుపరి విచారణలో సదరు నాటుసారా తయారికి ఉపయోగించే బెల్లం గురించి విచారించగా బుధవారపేట నివాసి అయిన నీలి షికారి వెంకటేష్ వద్ద తరుచుగా బెల్లం తీసుకొని వస్తానని గతంలో కూడ రెండు మూడు సార్లు అతనికి వద్దకు వచ్చానని ఇంతకు ముందు కూడ నాపై బెల్లం కేసు ఒకటి ఉందని తెలియజేశారు. సదరు నాటుసారాను మరియు ఆటోను, 60 లీటర్ల నాటుసారాను సీజ్ చేయడం జరిగిందని నిలిచికారి మోతిని అరెస్టుచేసి రిమాండ్‌కు పంపడం జరిగిందని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈదాడుల్లో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ రెహానా సిబ్బంది రామలింగయ్య, ఈరన్న, చంద్రపాల్ పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల సొమ్ము ఇష్టానుసారంగా దోపిడి

**పత్తికొండ,ఏప్రిల్ 29,ప్రభాతవార్త:**

పత్తికొండ మండల పరిధిలోని ఉపాధి కూలీల సొమ్మును ఎవరికి దొరికినంత వారు ఇష్టానుసారంగా దోచుకుతుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్న పట్టించుకునే నాధుడే లేడని తీవ్రంగా చర్చించుకుంటున్నారు.. మండలంలో జరుగుతున్న పనులను పర్యవేక్షించే టెక్నికల్ అధికారుల నుండి ఫీల్డ్ అసిస్టెంట్లు, సీనియర్ మేటీలు,ఏపివో ఉపాధి కూలీల శ్రమను దోపిడి చేసి దోచుకుంటన్నారనే విమర్శలు వినిపిస్తునన్నాయి. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జాతీ గ్రామీణ ఉపాధి పనులు కలిపిస్తే అధికారులు ఫీల్డు అసిస్టెంట్లు, సీనియర్ మేటీలు నుండి ఒకొక్క సీనియర్ మేటి నుండి పని చేస్తున్న పని ఏకపోయిన ఐదు మంది నుండి పది మంది వరకు కూలీలను రాసుకుంటున్నారు(మస్టర్)దీనికి ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఏపివో తో సహా ఎవరికి ఇష్టం ఫ్చినట్లుగా తమ చేతివాటాన్ని చూపుతు కూలీల కడుపు కొడుతు సొమ్ము చేసుకుంటున్నారని బహాటంగా చర్చలు జరుగుతున్నాయి. ఇంత జరుగుతున్న పర్యవేక్షించాల్సిన అధికారులు కన్నెత్తి కూడా చూడక పోవడంపై ప్రజా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికైన సంభంధిత అధికారులు వెంటనే స్పందించి పూర్తిస్థాయిలో విచారణ చేసి కూలీల సొమ్ము దోపిడికి గురి కాపాడాల్సిన అవసరం ఎంతైన ఉంది.

# హిందూ ముస్లీం ఐక్యతకు శ్రీమతి రోకియాబి ఉరుసు

**వెలుగోడు, ఏప్రిల్ 29, ప్రభాతవార్తః**



రోకియాబి ఉరుసు హిందూ ముస్లీం ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. నంద్యాల జిల్లా వెలుగోడు మండలం వెలుగోడు పట్టణంలో శ్రీమతి రోకియా బీబీ దర్గా ఉంది. ప్రతి సంవత్సరం ఈమె ఉరుసు అత్యంత వైభవంగా జరుగును స్త్రీ జాతిలో పుట్టి అనేక మహత్యములను చూపించి పేరు ప్రఖ్యాతిగాంచుటచే అనేక దూర ప్రాంతం నుండి భక్తులు వచ్చి దూప దీప నైవేద్యాలు సమర్పించి తరించుదురు. ఈమె దువా వల్ల భక్తుల కోర్కెలు భగవంతుడు తప్పక నేరవేర్చునని భక్తుల నమ్మకం, పురుష సందర్భంగా దర్గా పరిసర ప్రాంతాల్లో డెకరేషన్ కాంతులతో సందడిగా ఉంటుంది. మే1న గురువారం రాత్రి 11 గంటలకు దర్గావారి ఇంటి నుండి గంధం రేగింపు దర్గా అత్యంత వైభవంగా భాజభజంత్రీలతో బానసంచా పేలుస్తు దర్గాకు చేరుకుంటుంది. మే 2వ తేది శుక్రవారం ఉరుసు అత్యంత వైభవంగా జరుగును, సర్పంచ్ వెల్పుల జయపాల్, మాజీ సర్పంచ్ ఎం అబ్దుల్ కలాం బిఎం రసూల్, బిఎం ముర్తుజా అండ్ బ్రదర్స్, డా.జాకీర్ వుశేన్, బీడవలి అన్వర్‌లు లైటింగ్ డెకరేషన్‌కు సహకరించాలని దర్గా ముతవల్లి, దర్గా ఖాదర్ వలి తెలిపారు. ఉరుసు సందర్భంగా హిదాయత్, గుల్షాన్, సొసైటి అధ్యక్ష కార్యదర్శులు గఫారుల్లా, షాఖాద్రి కుమారులు జహురుల్లా షా ఖాద్రి, జహీర్ అలి, సర్దార్, రియాజ్ సలీంల సహకారంతో దర్గా వద్ద శుక్రవారం అన్నదానం కార్యక్రమం ఉంటుందన్నారు. ఉరుసు మహోత్సవానికి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డిని, ఎంపీ బైరెడ్డి శబరిని, మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బుడ్డా శేషారెడ్డిని, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వకర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డిని ఆహ్వానించినట్లు దర్గా కమిటీ వారు తెలిపారు.

# గ్రామాల్లో బాల్య వివాహాలు అరికట్టాలి

**నందవరం, ఏప్రిల్ 29, ప్రభాతవార్తః** మండలంలోని గ్రామాల్లో బాల్య వివాహాలను అరికట్టాలని స్థానిక రెవిన్యూ అధికారి కె శ్రీనివాసులు, మండల పరిషత్ అధికారి పుల్లయ్య తెలిపారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయం నందు వివిధ శాఖల అధికారుల సమావేశం నిర్వహించారు. ఈసమావేశాన్ని ఉద్దేశించి వివిధ శాఖల అధికారులు మాట్లాడుతూ బాల్య వివాహ నిరోధ చట్టం 2006పై ప్రతి ఒక్క అధికారి అవగాహన అమలుపరచు విధానంపై శిక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారి డా.శ్రీలేఖ, విద్యాధికారి రఘునాద్, వెలుగు ఏపీఎం రాఘవేంద్ర, గ్రామీణ విస్తరణాధికారి సందిప్, సూపర్‌వైజరులు సుచరిత, సుధావతి, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

**తుగ్గలి,ఏప్రిల్ 29,ప్రభాతవార్త:**



మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను కూలీలు అందరు సద్వినియోగం చేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి విశ్వమోహన్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని ఎద్దులదొడ్డి గ్రామ పంచాయితీలోని కోతికొండ గ్రామ శివార్లలో జరుగుతున్న ఉపాధి పనులను ఎంపిడివో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతు ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ.307లు ప్రభుత్వం కూలీ వేతనం ఇస్తుందని, కొలతలకు అనుగుణంగా పనిచేస్తే పూర్తి వేతనం లబిస్తుందన్నారు. కూలీలు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఉదయాన్నే పని జరిగే చోటుకు చేరుకొని వడదెబ్బ తగలకుండా జాగ్రత్తగా పనులు ముగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేటీ నారాయణ పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతులు..

**కోసిగి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన కోసిగిలో ఉన్న శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతులు ప్రారంభ మయ్యాయి.. ఈ శిక్షణ తరగతుల్లో విద్యార్థులకు అవసరమైనపుస్తకాలను, ఇతర విజ్ఞాన సము దాయమైన వస్తువులను విద్యార్థులకు అందుబాటులో ఉంచారు.. గ్రంథాలయాధికారి దుళ్లయ్య ఆధ్వర్యంలో ఈ వేసవిశిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు..విద్యార్థిని, విద్యార్థులకు ఈ వేసవి శిక్షణ తరగుతులు కొరకు గ్రంథాలయంలో బృహత్తర కార్యక్రమం ఏర్పాటుచేయడం విద్యార్థులకు చక్కని అవకాశమన్నారు.. విద్యార్థులందరూ గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.. కాలాన్ని దుర్వినియోగంచేసుకోకుండా ఉన్న సమయంలోనే ఇటువంటి కార్యక్రమాలను వినియోగించుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలనా న్నరు.. వేసవి సెలవులు వృధాకాకుండా ఎక్కువ పుస్తకాలు చదివి, దానిలోని ముఖ్యమైన విషయాలు ఆకలింపు చేసుకుని ఒక పుస్తకంలో రాసుకుని తెలివిని పెంచుకోవాలన్నారు.. చెడును పెంచే సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండి, మంచిన పెంచే పుస్తకాలను చదవడం మంచి అలవాటు అన్నారు..ముఖ్యంగా గ్రంథాలయంలో జరిగేఆట, పాటల్లో పాల్గొని వేసవి సెలవులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో పాఠకులు, వివిధ పాఠశాలల విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు..




# ఆప్కాస్ ఉద్యోగుల పదవి విరమణ పెంచాలి

**ఆదోని అర్బన్,ఏప్రిల్ 29,ప్రభాతవార్త**



ఆప్కాస్ ఉద్యోగుల పదవి విరమణ 60సం॥ల నుండి 62సం॥లకు పెంచాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు అన్నారు. ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పిలుపుమేరకు మంగళవారం మున్సిపల్ కమీషనర్‌కు నిరవధిక సమ్మె నోటీసును అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యవసర విభాగమైన టువంటి నీటి సరఫరా మరియు విద్యుత్ దీపాల కార్మికులకు కనీస వేతనం టెక్నికల్‌కు 29200,నాన్ టెక్నికల్‌కు 24500లు అమలు చేయాలన్నారు. 15సం॥లు పైబడిన కార్మికులను క్రమ బద్ధీకరించాలని,విధి నిర్వహణలో చనిపోయిన కార్మికునికి రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని,దీర్ఘకాలిక జబ్బులకు గురైన కార్మికులకు ప్రభుత్వం తరుపున వైద్య పరీక్షలు నిర్వహించాలని,సీనియార్టీ ప్రకారం జీతాలు చెల్లింపులు చేయాలన్నారు. అలాగే పదవీ విరమణ తర్వాత ఇతర ఉద్యోగులు మాదిరిగా గ్రాట్యూటీతో పాటు రూ.10వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# మూతపడిన సుజల స్రవంతి ప్రారంభం



**నందవరం, ఏప్రిల్ 29, ప్రభాతవార్తః** మండల పరిధిలోని నాగలదిన్నె గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్‌రెడ్డి అదేశాల మేరకు మూతపడిన సుజల స్రవంతిని యూనిట్-2 పునర్ ప్రారంభం మండల టిడిపి నాయకులు మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గ్రామ నడిబొడ్డున ఉన్న యూనిట్-1ను ఇప్పటికే ప్రారంభించి ప్రజలకు సురక్షిత మంచినీరు సరఫరా చేస్తున్నారు. ఈపథకం ద్వారా కేవలం రూ.5 లకే 20లీటర్ల సురక్షిత మంచినీటిని అందిస్తున్నారు. రెండు యూనిట్ల ద్వారా గ్రామ ప్రజలకు తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కాసీం వలి, రామకృష్ణారెడ్డి, ఈరన్న, జబ్బారు, ఎల్లప్ప, సత్యనారాయణరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీరాములు, ప్రజలు పాల్గొన్నారు.

# విపత్తుల సమయంలో ప్రజలకు అండగా నిలువండి

**కోవెలకుంట్ల, ఏప్రిల్ 29,ప్రభాతవార్త**



విపత్తుల సమయంలో ప్రజలను చైతన్య పరచి వారికి అండగా నిలువాలని తహశీలుదారు ప్రవన్‌కుమారరెడ్డి కోరారు. మంగళవారము స్థానిక రెవెన్యు కార్యాలయంలో సచివాలయాల సిబ్బందితో సమీక్ష సమావేషము నిర్వహించారు. ఇందలో యంపిడిఓ వరప్రసాదు, యస్ఐ మల్లికార్జునరెడ్డి, ఎఓ నిరంజన్ యంఈఓ వెంకటసుబ్బయ్యలు పాల్గొన్నారు. ఈసందర్భముగా తహశీలదారు మాట్లాడుతూ వేసవి కాలం అయినందున అనుకోకుండా విపత్తులు సంబవిస్తాయని చెప్పారు గాలి వాన రూపములో విపత్తు సంబవిస్తాయని అలాగే వాటి వల్ల పిగులు, పడుతాయని దీని వల్ల ప్రజలు అదౌర్యపకుండా వారికి మనోదౌర్యము నింపాలని కోరారు.

# విద్యార్థులు చదువుతో పాటు ఆటపాటల్లో రాణించాలి

**కర్నూలు విద్య, ఏప్రిల్ 29, ప్రభాతవార్తః**

విద్యార్థులు చదవులతో పాటు ఆట పాటల్లో కూడ రాణించాలని రాయలసీమ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య వి వెంకట బసవరావు పిలుపునిచ్చారు. మే 2న జరగనున్న యూనివర్శిటి సైన్స్ ఆర్ట్స్ కళాశాల విద్యార్థుల వీడ్కోలు దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలను వర్శిటి గ్రౌండ్‌లో వర్శిటి ఛాన్సులర్ ప్రారంభించారు. ఎంతో ఉత్సాహంతో వివిధ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులను ఆయన అభినందిచారు. కబడ్డీ, క్రికెట్, వాలీబాల్, త్రోబాల్ మరియు బ్యాడ్మింటన్ మొదలైన అంశాల్లో విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. పోటీల్లో పాల్గొంటున్న విద్యార్థులంతా క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. శారీరక శ్రమ జీవనశైలీలో భాగం చేసుకున్నప్పుడే ఆరోగ్యవంతులవుతారని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో వర్శిటి రెక్టార్ ఆచార్య ఎన్‌టికే నాయక్, రిజిస్ట్రార్ డా.బి విజయ్‌కుమార్ నాయుడు, క్రీడల కమిటీ కన్వీనర్ ఆచార్య ఆర్ భరత్‌కుమార్, డీన్ అఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య పివి సుందరానంద్, తదితరులు పాల్గొన్నారు.

# బాపూజీనగర్‌లో స్మశానానికి స్థలం కేటాయించాలి



**నంద్యాల టెక్కె, 29 ఏప్రిల్, ప్రభాతవార్త:** నంద్యాల మండలం పాండురంగాపురం గ్రామంలోని మజార గ్రామమైన బాపూజీ నగర్‌లో స్మశానానికి స్థలం కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ సీపీఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నంద్యాల రూరల్ తహశీల్దారు సత్య శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి వి.బాలవెంకట్ మాట్లాడుతూ గత 40సంవత్సరాలుగా బాపూజీ నగర్‌లో స్మశానవాటిక లేకపోవడంతో రోడ్డుపక్కన ఉన్న కాల్వగట్టుపై భూస్థాపితం చేస్తున్నారన్నారు. ఇక్కడ 500కుటుంబాలకు పైగా జీవనం సాగిస్తున్నారని అరకొర సదుపాయాలతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు కాలం వెల్లదీస్తున్నారని గ్రామంలోని సమస్యలు గురించి ఎన్నిసార్లు అధికారులకు విన్నవించుకున్నా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సమస్యలపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా గ్రామాన్ని సందర్శించి సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించినా ఇంతవరకు ఏ అధికారి గ్రామం వైపు చూడలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు బాపూజీనగర్ గ్రామాన్ని సందర్శించి సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో కలిసి ఆందోళన చేపడుతామన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**–విద్యుత్‌శాఖ ఎస్ఇ ఉమాపతి**



**ఆలూరు రూరల్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకోకుండ సిబ్బంది, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా విద్యుత్ ఎస్ఇ ఉమాపతి సూచించారు. ఆయన మంగళవారం ఆలూరు విద్యుత్ కార్యాలయాన్ని సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు, గాలులకు జిల్లాలో 250 విద్యుత్ స్థంభాలు పడిపోగా మరమ్మత్తులు చేయిస్తున్నామన్నారు. లోఓల్టేజి సమస్య లేకుండ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో 7,500 వ్యవసాయ విద్యుత్ బోర్ల కోసం దరఖాస్తులు రాగా 4,500 క్లియర్ చేశామన్నారు. విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలనా న్నరు.వర్షాలు కురుస్తుండటంతో అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరిగితే విద్యుత్‌శాఖ సిబ్బందికి సమాచారమివ్వాలని ఎస్ఇ సూచించారు.

# జిల్లాలో 29యూనిట్లకు రూ.4.50కోట్ల మేర రాయితీలు మంజూరు

**నంద్యాల, ఏప్రిల్ 29, ప్రభాతవార్త ప్రతినిధి**
సింగిల్ డెస్క్ విధాన క్రింద జిల్లాల పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల నుంచి అందిన దరఖాస్తులకు త్వరితగతిన అనుమతులు మంజూరు జారీచేయాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో డ్రిస్టిక్ ఇండస్ట్రీయల్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టరు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పరిశ్రమలశాఖ జిఎం జవహర్‌బాబు, డిఆర్డీఓ శ్రీధర్‌రెడ్డి, జిల్లానైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీకాంత్, పరిశ్రమల శాఖ డిప్యూటీ చీఫ్‌ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, ఎల్డీఎం రవీందర్‌కుమార్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ కిషోర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు జి.రాజకుమారి మాట్లాడుతూ గత త్రైమాసకాలంలో వివిధ పరిశ్రమల స్థాపనకు 46దరఖాస్తులు అందగా సింగిల్ డెస్క్ పోర్టల్ క్రింద 43 పరిశ్రమలకు అనుమతులు మంజూరుచేస్తూ ఆమోదం తెలిపారు. మిగిలిన మూడు దరఖాస్తులకు సంబంధించి నిర్దిష్ట గడువులోపు తగుచర్యలు తీసుకోవాలని పర్యావరణ పరిరక్షణ ఫ్యాక్టరీస్ అధికారులను ఆదేశించారు. చిన్న, మధ్య తరహా పరి శ్రమల ప్రోత్సాహం కొరకు పెట్టుబడి రాయితీల క్రింద జిల్లాలో ఉత్పాదన, సేవారంగాల్లోని 29యూనిట్లకు మొత్తం రూ.4.50కోట్ల విలువ రాయితీ ప్రయోజనాలు మంజూరుచేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఎంఎస్ఎంఇ యూనిట్లను రాష్ట్రముఖ్యమంత్రి వర్చువల్ విధానంలో ప్రారంభించనున్న నేపథ్యంలో డోన్ మండలం జలదుర్తి గ్రామంలో 36.09ఎకరాల్లో ప్రారంభించే అవకాశంఉందని ఈ సమావేశంలో స్థానిక ప్రజాప్రతినిధులు కూడ పాల్గొనేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ప్రధాన



మంత్రి విశ్వకర్మయోజన ద్వారా వచ్చిన దరఖాస్తుల్లో 3,179 మందికి శిక్షణ ఇచ్చామని, పెండింగ్‌లో ఉన్న 1800 దరఖాస్తులను స్టేజి3కి తీసుకువెళ్లాలని కలెక్టరు ఆదేశించారు. జిల్లాలో ఉన్న స్కిల్‌హబ్స్‌కు కేటాయించిన లక్ష్యాలన్నింటిని నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను కలెక్టరు ఆదేశించారు. జిల్లాలో జరుగుతున్న అన్నిరకాల శిక్షణలలో ఎలాంటి సమస్యలు లేకుండ పూర్తిచేయాలని ఆదేశించారు. స్కిల్ కాలేజ్ ట్రైనింగ్స్, జాబ్‌మేళాలు, ఇండస్ట్రీయల్ వివిధ ట్రైనింగ్‌ల గురించి కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ నిరంజన్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి మురళీమోహన్, పాలిటెక్నిక్ కళాశాల, ఐటిఐ కళాశాల, సీడ్ అప్ సిబ్బంది, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వ్యక్తి మృతి..

**- కుళ్లిన మృతదేహం.. నాలుగు రోజుల తర్వాత వెలుగులోకి..**

**కోసిగి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**
కోసిగి మండల పరిధిలోని కామనదొడ్డి గ్రామ పొలాల్లో వ్యక్తి మృతదేహం కనిపించడంతో ఈ విషయం ఆయా గ్రామాల్లో హల్‌చల్ చేసింది..కుళ్లిన మృతదేహాన్ని గమనించిన కొందరు ఎవరో హత్య చేసి పొలాల్లో పారేసారని సోషల్ మీడియాలో దుమారం రేగింది..దీంతో విషయం తెలుసుకున్నఎస్ఐ హనుమంతరెడ్డి తన సిబ్బందితో హుటాహుటిన సంఘటన స్థలంకు చేరుకుని కుళ్లిన మృతదేహం పరిశీలించారు..ఆ వెంటనే చుట్టుపక్కల ఈ విషయంపై విచారణ చేసారు.. మృతుడు అగసనూరు గ్రామానికి చెందిన చిన్నిమూతి నాగ రాజుగా గుర్తించారు..ఆ మేరకు వివరాలను తెలియజేసారు.. అగసనూరు గ్రామానికి చెందిన చిన్నిమూతి నాగరాజు(40) అనే వ్యక్తి దొంగతనాలకు పాల్పడుతూ అతిగా మద్యం సేవించేవాడని, ఈ నేపథ్యంలో గత నాలుగు రోజుల క్రితం కామనదొడ్డి గ్రామ పొలిమేరలో ఉన్న ఆంజినేయస్వామి గుడిలో చోరికి పాల్పడి అక్కడే అతిగా మద్యం సేవించి పొలాల్లో వెళ్తుండగా అక్కడినే తూలి బోర్లపడి మృతి చెందినట్లు తెలిపారు.. అయితే మృతుడు పొలాల మధ్య మృతి చెందడంతో ఎవరు గుర్తించలేక పోయారు..అక్కడే నాలుగు రోజుల పాటు పడి ఉండడంతో శవం కుళ్లిపోయి దుర్వాస వస్తుండడంతో ఉపాధి పనులకు వెళ్తున్న వారు దీనిని గమనించి పోలీసులకుతెలియజేసారని చెప్పారు..దీంతో కుళ్లిన శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆదోని ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.మృతుడికి భార్య వదిలిపెట్టినట్లు, అతిగా మద్యం సేవించడంతో పాటు పాలు దొంగతనం కేసుల్లో ముద్దాయిగా ఉన్నట్లు తెలిపారు..



## ఉత్సవ విగ్రహం పై పడిన సూర్యకిరణాలు

**బనగానపల్లె, ఏప్రిల్29, ప్రభాతవార్త:**



బనగానపల్లె పట్టణ శివార్లలోని రవ్వలకొండ పై వెలసిన శ్రీశ్రీశ్రీ చెంచులక్ష్మి సమేత పావన నరసింహ స్వామి దేవస్థానం నందు సోమ వారం సాయంకాలం సూర్య కిరణాలు ఉత్సవ విగ్రహం మీద పడడం జరిగిందని దేవస్థాన వ్యవస్థాపక అధ్యక్షులు, నిర్మాణకర్త, ధర్మకర్త, ట్రస్ట్ వ వ్యవస్థాపక అధ్యక్షులు, విశ్వహిందు ప్రచారకులు, ప్రధాన అర్చకులు బాలిశెట్టి పావన నరసింహమూర్తి మంగళవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా పావన నరసింహమూర్తి మాట్లాడుతూ దేవాలయం పడమరన ఉండడం వల్ల సూర్యుడు అస్తమించే సమయంలో సూర్యకిరణాలు దేవాలయంలోకి పడతాయని తెలిపారు. ఒక ఉత్సవ విగ్రహం పై మాత్రమే సూర్యకిరణాలు పడ్డాయన్నారు. గతంలో స్వామి వారికే మాత్రమే సూర్యకిరణాలు పడేవని ఈసారి ఉత్సవ విగ్రహానికి మాత్రమే సూర్యకిరణాలు పడ్డాయని విశేషం ఏమిటంటే వైశాఖ శుద్ధ పాడ్యమని ఆయన తెలిపారు.

## ఏటిఎం దొంగతనానికి పాల్పడిన నిందితులకు 3 సంవత్సరాలు జైలు శిక్ష



**కల్లూరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్తః**
చిన్నటేకూరులోని ఏటిఎం దొంగతనానికి ప్రయత్నించిన నిందితులకు కర్నూలు జ్యూడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ నెలన్నర రోజుల్లోనే ఒక్కొక్కరికి మూడు సంవత్సరాల జైలు శిక్ష, రూ.14 వేలు జరిమాన విధించారని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. వివరాల్లోకి వెళ్లితే ఈనెల 24 అర్ధరాత్రి చిన్నటేకూరు గ్రామంలో ఉన్న బ్యాంక్ అఫ్ బరోడా ఏటిఎంను ఎత్తుకుపోవడానికి ప్రయత్నిస్తుండగా గ్రామ యువకులు గమనించి పోలీసులకు సమాచారం అందించి దొంగలను పట్టుకోవడం, అరెస్టుచేసిన విషయం తెలిసిందే. సున్నీ షాహీద్‌ఖాన్, సున్నీ ఇమ్రాన్ ఖాన్, మహమ్మద్ జంసాద్ ఖాన్ మహమ్మద్ షావ్కర్ ఖాన్ నలుగురు నిందితులపై కోర్టు వారు త్వరితగతిన విచారణ జరిపి తీర్పు వెలువరించారు. ముద్దాయిలకు శిక్షపడేవిధంగా కృషిచేసిన స్పెషల్ ఏ పి పి అనిల్‌కుమార్, దర్యాప్తు అధికారులు కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్, కర్నూలు రూరల్ సిఐ చంద్రబాబు నాయుడు, ఉలిందకొండ ఎస్ఐ ధనుంజయ, కోర్టు కానిస్టేబుల్ మహేష్, శేఖర్‌లను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అభినందించారు.

## ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య

**కొత్తపల్లె, ఏప్రిల్ 29, ప్రభాతవార్తః**



ఉరివేసుకొని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని జి వీరాపురం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల మేరకు జి వీరాపురం గ్రామానికి చెందిన బోగోలు నాగేశ్వర్‌రెడ్డి లక్ష్మీదేవిల కుమారుడు నాగార్జున రెడ్డి (35) హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ సంస్థలో హెల్త్ ఇన్సురెన్స్ ఏజెంట్‌గా పనిచేసేవాడు. అక్కడి నుండి సోమవారం రాత్రి బయలుదేరి మంగళవారం తెల్లవారుజామున జి వీరాపురం గ్రామానికి చేరుకున్నారు. ఉదయానే వారి తల్లిదండ్రులు నాగేశ్వర్‌రెడ్డి, లక్ష్మిదేవిలు ఉపాధి పనులకు వెళ్లారు. ఇంట్లో ఏవరు లేని సమయంలో తనకు ఒల్లునొప్పులు, మంటలు ఉన్నాయని పైకి చెప్పుకోలేని రోగంతో బాధపడుతున్నానని సూసైడ్ లెటర్ రాసి ఆత్మహత్య చేసుకున్నారు. పనులకు వెళ్లి ఇంటికి వచ్చిన తల్లిదండ్రులు తమ కుమారున్ని విగతజీవిగాచూసి కన్నీరు మున్నీరయ్యారు. మృతుడు తండ్రి నాగేశ్వర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ రవీంద్రబాబు తెలిపారు.

## విద్యుదాఘాతంతో మృతిచెందిన జనార్ధన్‌కు

**నివాళులర్పించిన మాజీ ఎంఎల్ఏ గంగుల**

**రుద్రవరం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**
మండలకేంద్రమైన రుద్రవరం తెలుగుపేటకు చెందిన అన్నదాసు జనార్దన్ సోమవారం విద్యుదాఘాతంతో మృతిచెందారు. విషయం తెలిసిన వెంటనే ఆళ్లగడ్డ మాజీ ఎంఎల్ఏ గంగులబ్రిజేంద్రారెడ్డి రుద్రవరానికి చేరుకుని మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబీకులకు ప్రగాఢసానుభూతిని తెలిపారు. అనంతరం గంగులబ్రిజేంద్రారెడ్డి మాట్లాడుతూ ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు రుద్రవరం మాజీ సర్పంచ్ కొల్లంపుల్లయ్య, నల్లవాగుపల్లె కాదర్‌బాష, బండారుపెద్దన్న, అన్నదాసుపెద్దబాలన్న, పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.



## ఆసుపత్రి వైద్యులు మరియు వైద్యసిబ్బంది పేషంట్స్‌కు అందుబాటులో ఉండాలి

**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 29, ప్రభాతవార్తః**
ఆసుపత్రి వైద్యులు మరియు వైద్యసిబ్బంది పేషంట్స్‌కు అందుబాటులో ఉండి అయా విభాగాలలో వైద్యులు మరియు సిబ్బంది సమయపాలన పాటించి పేషంట్లకు మెరుగైన వైద్యం సేవలు అందించాలని హెచ్ఓడిలకు ఆసుప్రతి సూపరింటెండెంట్ డా. కె వెంకటేశ్వర్లు అదేశించారు. మంగళవారం ధనంతరి హాల్‌లో వివిధ విభాగాల హెచ్ఓడిఎస్‌తో ఐవిఆర్ఎస్ ఎన్టీఆర్ వైద్యసేవ మరియు ఈ హాస్పిటల్ పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఆసుపత్రిలో క్యూ ఆర్ కోడ్‌లు ఓపీ మరియు ఐపి విభాగాలలో అందుబాటులోకి అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఆసుపత్రిలో పేషెంట్లకు అందుతున్న వైద్యసేవలపై వాటికి సంబంధించిన ఫ్రీడ్ బ్యాక్ క్యూఆర్ కోడ్‌లో నమోదు అయ్యే విధంగా పెషెంట్లకు అవగాహన ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమానికి కర్నూలు వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డా.చిట్టి నరసమ్మ, డిప్యూటి సూపరింటెండెంట్ డా.శ్రీరాములు, డా.సీతారామయ్య, హెచ్ఓడిఎస్ డా.హరిచరణ్, డా.శ్రీనివాసులు, డా.లక్ష్మిబాయి, డా.మాధవి, డా. శ్యామల, అసుపత్రి అడ్మినిస్ట్రేటర్ డా.శివబాల నగాంజన్, డా.కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఇళ్లలో ఆభరణాలు, విలువైన వస్తువులు ఉంచుకోరాదు

**- ఊరెళితే పోలీసులకు సమాచారం ఇచ్చి వెళ్లండి**
**- టూటౌన్ సీఐ ఎన్.రాజశేఖర్‌రెడ్డి**

**ఆదోనిలీగల్, ఏప్రిల్29, ప్రభాతవార్త;** పట్టణ ప్రజలు ఎవైనా ఊర్లకు వెళ్లాల్సి వస్తే సంబంధిత పోలీసులకు సమాచారం ఇచ్చి వెళ్తే, ఆ ఇంటివైపు పోలీసులు నిఘా ఉంచి రౌండ్స్ వేస్తారని టూటౌన్ సీఐ ఎన్.రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ప్రభాతవార్తతో మాట్లాడారు. ఇటీవల దొంగతనాలు అధికమయ్యాయన్నారు. ఈ నేపథ్యంలో ఇంటింటికి టూటౌన్ పరిధిలో కర పత్రాలు పంపిణీ చేశరు. అపరిచితులు ఇళ్ల వద్దకు వచ్చినప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఇళ్లల్లో బంగారు ఆభరణాలు, విలువైన వస్తువులు ఉంచుకోకుండా సంబంధిత బ్యాంకుల్లోని లాకర్లలో ఉంచుకోవాలన్నారు. గత నెల మార్చి 29న పట్టణంలోని వెంకన్నబావి వీధిలో ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళపై ఆదోని బోయగేరికి చెందిన వడ్డే రవికుమార్ అనే వ్యక్తి మెడపై కత్తి పెట్టి బంగారు చైన్, నల్లపూసల దండను దొంగలించుకెళ్లగా, ఆ కేసును చేదించి ఆ దొంగను రిమాండ్‌కు పంపడం జరిగిందన్నారు. ఆ మహిళ సొమ్మును అప్పజెప్పడం జరిగిందన్నారు. సాధ్యమైనంతవరకు ఇంటికి సీసీ కెమెరాలు, అలారం లాంటివి అమర్చుకోవాలన్నారు. దొంగతనాలపై ప్రత్యేక నిఘా ఉంచామని, ప్రజలు వారివారి ఇళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీఐ తెలిపారు. కుక్కలు మొరిగినప్పుడు వెంటనే బయటికి వచ్చి గమనించాల్సిన అవసరం ఉందన్నారు. దొంగతనాల కేసులు పరిష్కారంలో త్వరితగతిన తమ శాఖాపరమైన చర్యలు ఉంటాయన్నారు.



## నంద్యాల జిల్లా ఆర్యవైశ్య కార్యదర్శిగా కొప్పరపు రవిప్రసాద్

**: జిల్లా కమిటిలో అవకాశం కల్పించడంపై హర్షం**
**: జిల్లా కమిటి ఆర్యవైశ్య నాయకుడిగా బాధ్యతల స్వీకరణ**
**: కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారి సేవకు జీవితం అంకితం**

**ఆత్మకూరు,ఏప్రిల్29,ప్రభాతవార్త:**



పట్టణానికి చెందిన వాణిజ్య విభాగంతో పాటు ఆర్యవైశ్య జిల్లా కమిటిలో అవకాశం కల్పించడంపై కొప్పరపు రవిప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కన్యకా పరమేశ్వరి అమ్మవారి సేవకు తమ జీవితం అంకితం చేయడం జరిగిందన్నారు. సోమవారం ఆత్మకూరు పట్టణంలో అమ్మవారి శాలలో జరిగిన మండల, జిల్లా, ఆర్యవైశ్య నూతన కమిటిలో కార్యదర్శిగా ఎంపిక కావడంపై జిల్లా ఆర్యవైశ్య నాయకులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఆర్యవైశ్య సంఘాన్ని అభివృద్ధి చేసే దిశగా ముందుకెళ్తూ అమ్మవారి సేవలో ఉంటూ అన్ని విదాలుగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని వివరించారు. జిల్లా ఆర్యవైశ్య కమిటిలో ఎంపికపై ఆత్మకూరు మండల, పట్టణ ఆర్యవైశ్యులకు అందరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.


## అత్యంత భక్తిశ్రద్దలతో మారెమ్మ అవ్వ స్వామి దేవర వేడుకలు

**తుగ్గలి,ఏప్రిల్ 29,ప్రభాతవార్త:**
మండల పరిధిలోని లక్ష్మితాండాలో మారెమ్మ అవ్వ స్వామి దేవర వేడుకలను మంగళవారం గిరిజనులు అత్యంత భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. నూతనంగా దాదాపు రూ.40లక్షలతో నిర్మించిన ఆలయాలలో గత నెలలో తాండాలో శ్రీసంత్ సేవాలాల్ మహరాజ్ స్వామి, మారెమ్మ అవ్వ స్వాముల విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాన్ని సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. 41 రోజుల తరువాత దేవర ఉత్సవాలను తాండాలో గిరిజనుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి. దేవర ఉత్సవాలను పురస్కారించుకొని ఎక్కడెక్కడో వ్యాపార పరంగా, ఉద్యోగ రిత్యా వెళ్ళిన వారు, భంధు మిత్రులు తరలిరావడంతో తాండా జనసందోహంతో నిండిపోయింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ స్వామి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.. అలాగే జడ్పీటిసి పులికొండ నాయక్, మాజీ జడ్పీటిసి నారాయణనాయక్, వైసిపి నాయకులు తుగ్గలి చంద్రశేఖర్‌రెడ్డి, జిట్టా నాగేష్ యాదవ్, వెంకటేష్‌నాయక్, తుగ్గలి శ్రీనివాసరెడ్డి, రామచంద్రారెడ్డి, టిడిపి నాకులు బీసి వెంకటస్వామి యాదవ్, బీసీ చంద్రశేఖర్‌యాదవ్, జయరాం నాయక్ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నిర్వాహకులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనుల అక్రమాలపై.. డిఎల్‌పిఓ విచారణ

**- తప్పులతడకగా పంచాయతీ కార్యదర్శి సమాచారం**
**- ఆగ్రహం వ్యక్తం చేసిన డిఎల్‌పిఓ**
**- నివేదికను ఉన్నతాధికారులకు నివేదిస్తామన్న అధికారిణి**



**మంత్రాలయం,ఏప్రిల్ 29,ప్రభాతవార్త:**
మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో జరిగిన అభివృద్ధి పనుల అక్రమాలపై డిఎల్‌పిఓ నూర్జహాన్ మంగళవారం విచారణ చేపట్టారు.గ్రామ పంచా యతీ కార్యదర్శి మహేష్ గతఐదు సంవత్సరాలలో గ్రామంలో జరిగిన ప్రభుత్వ పనులపై సమాచారం ఇవ్వాలని గ్రామానికి చెందిన ఆర్‌టిఐ ఫోరంఫర్ జిల్లా లీగల్ కన్వీనర్ విజయ్‌కుమార్ సమాచారం అడిగారు. అయితే కార్యదర్శి సమాచారాన్ని తప్పులతడకగా ఇవ్వడంతో గ్రామంలో జరిగిన ప్రతి అభివృద్ధి పనిని ప్రత్యేకాధికారితో విచారణ చేయాలని కమీషనర్,కలెక్టర్,సబ్‌కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఇందులో భాగంగా ప్రత్యేకాధికారిగా డిఎల్‌పిఓను ప్రభుత్వం నియమించి విచారణ చేయాలని ఆదేశించింది.విచారణ నిమిత్తం డిఎల్‌పిఓ గ్రామంలో విచారణ చేశారు.ఈ విచారణలో పంచాయతీ కార్యదర్శి రికార్డులు సక్రమంగా మెయింటేన్ చేయలేదని తెలుసుకున్నారు.ఒక పనిని రెండుమార్లు రికార్డుల్లో నమోదు చేసినట్లు తెలిపారు.ఈ విషయాలపై డిఎల్‌పిఓ కార్యదర్శిపై ఆగ్రహంవ్యక్తం చేశారు.రెండుమార్లు ఎందుకు నమోదు చేశారంటూ డిఎల్‌పిఓ కార్యదర్శిని నిలదీశారు.పొరపాటు జరిగినట్లు కార్యదర్శి ఒప్పుకున్నారు.గ్రామంలో జరిగిన ఆర్‌డబ్ల్యుఎస్ పనుల్లో అక్రమంగా బిల్లులు చేసినట్లు తేలిందన్నారు.ఈ విషయంపై కార్యదర్శిని అడిగితే అందుకు కార్యదర్శి మౌనం వహించారు.పంచాయతీ కార్యదర్శి మహేష్ తీరు మార్చుకోకపోతే ఇబ్బందులు పడతారన్నారు.నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు పంపుతామని డిఎల్‌పిఓ తెలియజేశారు.వీరివెంట ఈఓ ఆర్‌డి ప్రభావతి,ఫోరంఫర్ ఆర్‌టిఐ జిల్లా అధ్యక్షులు ఎల్లప్ప,ఆర్‌డబ్లుఎస్ ఏఈ వెంకటరాముడు, సర్పంచ్ మేకల సుజాత,సాగునీటి సంఘం అధ్యక్షులు వెంటక రాముడు గ్రామస్తులు హుసేని,యాగంటి ఈరన్న, బంద్రాళ్ళ నరసింహులు, కురువ రఘు, మోడల్ స్కూల్ ఛైర్మెన్ వెంకటేష్, బంగారయ్య, చిదానంద జనసేన నాయకులు యేసేబు తదితరులు ఉన్నారు.

## ఆర్డీటీ సెట్ నిలిపివేతతోపేద విద్యార్ధులపై ప్రభావం

**-కేంద్రం చర్యలతో ఆర్డీటీ మనుగడకు ప్రమాదం**
**- మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ**



**తుగ్గలి,ఏప్రిల్ 29,ప్రభాతవార్త:**
దాదాపు ఐదున్నర దశబ్దాలుగా మానవత్వంతో సేవలు అంధిస్తున్న ఆర్డీటీ కేంద్రం చర్యలతో ఆర్డీటీ మనుగడకే ప్రమాదం ఏర్పడిందని, కావున ఆర్డీటీ సేవలు సజావుగా సాగేలా చూడాలని,ఎఫ్‌సీఆర్ఏ రిజిస్ట్రేషన్ రెన్యూవల్ చేయాలని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ డిమాండ్ చేశారు. మంగళవారం లక్ష్మితాండాలో జరిగిన దేవర ఉత్సవాలకు ఆమె హాజరయ్యారు. అనంతరం ఆమె గిరిజనులతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతు ఆర్డీటీ అనేది కుల మతాలకు రాజకీయాలకు సభంధం లేకుండా పేదల అభ్యున్నతి కోసం ఆర్డీటీ(రూరల్ డెవల్పెంట్‌ట్రస్ట్) నిరంతరం కృఋషి చేస్తుందని ఐదు దశబ్దాలుగా మానవత్వంతో సేవలు అంధిస్తున్న ర్డీటీ నేడు నిర్వీర్యం అయ్యే పరిస్థితి ఏర్పడిందని కావున కేంద్ర ప్రభుత్వం స్పందించి ఆర్డీటీకకి ఎఫ్‌సిఆర్ఏ రిజిస్ట్రేషన్‌ను పురుద్దరించక పోవడంతో ఆర్డీటీపై ఆధారపడిన ఎంతో మంది జీవితాలు నేడు అగమ్యగోచరంగా మారుతున్నాయని ఆమె తెలిపారు. ఉమ్మడీ రాష్ట్రాల్లో ఆర్డీటీ సేవలు తెలియనివి కావని, ఆర్డీటీ సేవలు సజావుగా సాగేల చూడాలని ప్రధాన మంత్రికి ప్రతి ఒక్కరు లేఖలు రాయాలని ఆమె తెలిపారు.

## వరకుమారి మృతికి మాజీ ఎంఎల్ఏ సంతాపం



**చాగలమర్రి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**
మండలంలోని మద్దూరు గ్రామానికి చెందిన వైకాపా నాయకులు సాల్మన్ సతీమణి వరకుమారి(46) అనారోగ్యతో సోమవారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ మాజీ ఎంఎల్ఏ గంగులబ్రిజేంద్రారెడ్డి మంగళవారం గ్రామానికి చేరుకుని మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబానికి సానుభూతిని తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో వైకాపా నాయకులు ఎంపిపి వీరభద్రుడు, దస్తగిరి, గణేష్‌రెడ్డి, వెంకటరమణ, జమాల్‌వలి, ప్రతాప్, షరీఫ్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థ భవన పరిశీలన

**చాగలమర్రి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**



చాగలమర్రి పట్టణంలోని శిథిలావస్థకు చేరిన పాత ఎంపిడిఓ కార్యాలయ భవనాన్ని మంగళవారం ఎంపిపి వీరభద్రుడు, ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవనం పైకప్పు పెచ్చులూడి పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి భవనాన్ని పడగొట్టి నూతన భవనం నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఎఇ కొండారెడ్డి, ఎంపిఓ రాజ్‌కుమార్, శ్రీనివాసులు, రంగయ్య , తదితరులు పాల్గొన్నారు.

## మీడియాపై.. డిఇ నాగేశ్వరరావు చిందులు

**నంద్యాల, ఏప్రిల్ 29, ప్రభాతవార్త ప్రతినిధి**
నంద్యాల పర్యవేక్షక ఇంజనీరు కార్యాలయంలో (ఎస్ఇ)డిఇగా విధులు నిర్వహిస్తున్న నాగేశ్వరరావు మీడియాపై ఆంక్షలు విధించారు. కార్యాలయంలోనికి రావాలంటే అనుమతి తప్పనిసరి అని హుకుం జారీచేశారు. కార్యాలయం కాంపౌండులో బోర్డు ఫోటో తీయడానికి విలేకరులకు ఏమి అధికారముందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విలేకరులకు ఏమైనా ప్రత్యే అధికారాలుంటాయా అని అంటున్నారు. డిఇ నాగేశ్వరరావు మీడియా వారు కార్యాలయం ఫోటోలు తీస్తే ఎందుకు భయపడుతున్నారో అర్థం కావడం లేదు. తీసిన ఫోటోను వెంటనే డిలిట్ చేయాలని కార్యాలయంలో పనిచేస్తున్న వ్యక్తిని పురమాయించారు. విద్యుత్‌శాఖకు సంబంధించి సమాచారం ఇవ్వాలంటే ప్రతివారికి సమాధానం చెప్పాలా అని ఎదురు ప్రశ్నవేశారు. డిఇ పనిచేస్తున్న కార్యాలయం ప్రభుత్వానిది, ఆయన సొంతమా అన్నది ఆయనే చెప్పాలి, విలేకరులు సమాచారాన్ని సంబంధిత అధికారులను అడుగుతారే తప్ప దారినిపోయేవారిని అడగరన్నది సదరు డిఇకి తెలియదా? విలేకరులను రావద్దని చెప్పడం, ఫోటోలు తీయవద్దని చెప్పి హుకుం జారీచేస్తుండటంతో కార్యాలయంలో ఏమైనా ఇతర కార్యక్రమాలు జరుగుతున్నాయా అని అనుమానించాల్సిన పరిస్థితి ఏర్పడింది. విలేకరులతో గౌరవంగా మాట్లాడి సమాచారాన్ని సదరు అధికారి నుంచి తీసుకోండి, లేదంటే తర్వాత కలవండి సిద్ధంచేసి ఉంచుతామని చెప్పడం మాట్లాడ వలసిన తీరు అని సదరు అధికారికి తెలియదేమో. కార్యాలయంలోనికి రాకుండ అడ్డుకోవడం వల్ల అనేక అనుమానాలు ఉదయిస్తున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి విలేకరులపై దురుసుగా ప్రవర్తిస్తున్న డిఇపై చర్యలు తీసుకుంటారా? వివరణ ఇస్తారా? అన్నది తేలాల్సి ఉంది.